నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 20 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 30

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - శరదృతువు, కార్తీక మాసం బహుళ పక్షం అమావాస్య ఉ.10.35, విశాఖ ఉ.10.24, వర్జ్యం మ.2.50 నుంచి 4.36 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.50 నుంచి 10.35 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

## వసుధైక కుటుంబం
# సత్యసాయి సంకల్పం

● మానవసేవే మాధవసేవగా సేవలు ● శతజయంతి వేడుకలు జరుపుకోవడం మనకు వరం ● శ్రీ సత్యసాయి స్మారక తపాలా బిళ్ల ఆవిష్కరించిన ప్రధాని, చంద్రబాబు ● అనంత దాహార్తిని తీర్చిన మహనీయుడు సత్యసాయి : సిఎం చంద్రబాబు ● సాయి స్థాపించిన సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా అమోఘ సేవలు : డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ● ప్రధానమంత్రి నరేంద్ర మోడీ


7 లో

శ్రీ సత్యసాయి బాబా సంకల్పమే వసుదైవ కుటుంబం అని, ఆయన పాటించిన ప్రేమ, సేవా భావన ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో భాగంగా బుధవారం శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు జరుపుకోవడం మనకు ఓ వరం అన్నారు.శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూ.100 విలువైన స్మారక నాణేన్ని విడుదల చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీ సత్యసాయి స్మారక తపాలా బిళ్లల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి విడుదల చేశారు.మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం అని, వీటన్నిటినీ శ్రీ సత్యసాయి బోధించారని, సేవా పరమో ధర్మః అనేని మన మూల జీవన విధానంలోనే ఉందన్నారు.


2 లో

# నదులు అనుసంధానం చేస్తాం

● ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత కూటమి సర్కారుదే
● డిమాండ్ ఆధారిత పంటలు రైతన్నలు సాగు చేయాలి
● ఇతర దేశాలకూ రైతులు ఎగుమతి చేయాలి
● వైఎస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రిలో సీఎం చంద్రబాబు
● పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

ఎన్ని ఇబ్బందులు వచ్చినా నదులు అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ప్రజావేదిక నుంచి అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ 2వ విడత నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చానని, నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారని సీఎం అన్నారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

● 513 పాయింట్ల లాభంతో ముగిసిన సెన్సెక్స్ ● 26,000 మార్కును తిరిగి అధిగమించిన నిఫ్టీ ● భారీగా పుంజుకున్న ఐటీ, బ్యాంకింగ్ షేర్లు

## ఈసీపై రాహుల్ ఓట్ చోరీ విమర్శలు


6 లో

● ఇది రాజకీయ అసంతృప్తి
● రాహుల్‌కు 272 మంది ప్రముఖుల లేఖ

'ఓటు చోరీ' ప్రచారంలో భాగంగా.. కేంద్ర ఎన్నికల సంఘం)పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు తీవ్ర ఆరోపణలు చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మారేడుమిల్లిలో మరో
# ఎన్‌కౌంటర్

● ఏడుగురు మావోయిస్టుల మృతి ● భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం ● మీడియాకు వివరాలు వెల్లడించిన ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా


2 లో

ఏపీ ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. బుధవారం తెల్లవారుజామున భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ ఉన్నట్లు సమాచారం. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## చెవిరెడ్డి ఆస్తులు
# అటాచ్

● మద్యం కుంభకోణంలో నిందితులు
● రూ.54 కోట్లను బ్లాక్ మనీగా మార్చినట్లు ఆధారాలు


3 లో

ఏపీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం ఆస్తుల జప్తునకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన తనయుడు మోహిత్ రెడ్డి మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు చేపడుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం.. తాజాగా చెవిరెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకు ప్రభుత్వం అనుమతి కోరింది.

## మళ్లీ నితీశే
# బీహార్ సీఎం

● బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా సామ్రాట్ చౌదరీ ● బీజేపీ ఉప శాసనసభాపక్ష నేతగా విజయ్‌కుమార్ సిన్హా ఎన్నిక


6 లో

జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ను బిహార్ శాసనసభాపక్షనేతగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు మంత్రి శ్రవణ్ తెలిపారు. మరోవైపు బీజేపీ శాసనసభాపక్షనేతగా మాజీ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ ఎన్నికయ్యారు. మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా ఉపశాసనసభాపక్షనేతగా ఎంపికయ్యారు. వీరిని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య తెలిపారు."బిహార్లో ఎన్డీఏ చారిత్రక విజయం సాధించింది. బిహార్ ప్రజలు ఎన్డీఏపై నమ్మకాన్ని పెట్టుకున్నారు. నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రధానమంత్రి మోదీ సహా ప్రముఖులు హాజరవుతారు.

## అంతా ఇంతే!




బాబు పాలనొచ్చింది, మళ్లీ ఎన్‌కౌంటర్లు మొదలయ్యాయి అని అనుకుంటారేమో సార్ !

## మెడికల్ సీట్ల కేటాయింపు ప్రకటన
# విధానంలో మార్పు

● మొదట ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
● పీజీ సీట్ల ప్రవేశాలకు అమలు చేయనున్న హెల్త్ యూనివర్సిటీ


2 లో

వివిధ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల తుది జాబితాలను ప్రకటించే ముందు ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అధికారులను ఆదేశించారు. తద్వారా అర్హులైన విద్యార్థులు సీట్లు పొందకుంటే వారు యూనివర్శిటీకి తమ అభ్యంతరాలను తెలియజేసే అవకాశం కలుగుతుందని మంత్రి వివరించారు. ఇటీవల ముగిసిన గవర్నమెంట్ కోటా ఎంబిబిఎస్ ప్రవేశాల జాబితాల ప్రకటన తుదిదశలో కొందరు విద్యార్థులు తమకన్నా నీట్ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన వారికి సీట్లు కేటాయించారని అభ్యంతరాలు తెలిపారు.

## దేశంలోనే నెంబర్ వన్
# టూరిజం హబ్‌గా ఏపీ

● 2027 నాటికి రాష్ట్ర దశ దిశను మార్చేలా పెట్టుబడులు ● సీఐఐపై విషం చిమ్ముతూ వైసిపి తప్పుడు ప్రచారాలు ● ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ


3 లో

విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్‌లో రాష్ట్ర దశదిశను మార్చే విధంగా పెట్టుబడులు రావడం జరిగిందని ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ, రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో పెట్టుబడులు తీసుకొస్తున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎవడికి పుట్టిన బిడ్డరా వెక్కి వెక్కి ఏడుస్తున్నావ్ అన్న చందంగా తయారైంది. 2014 -19 లో సీఎం చంద్రబాబుని నమ్మి 33 వేల ఎకరాలు రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా ఇస్తే... రూ.10 వేల కోట్లు రాజధాని నిర్మాణానికి ఖర్చు చేశారు.

## బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో
# ఆర్వో ప్లాంట్లు

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ● రూ.20.29 కోట్లు మంజూరు ● రూ.16.85 కోట్లతో 922 బీసీ హాస్టళ్లలో ● రూ.3.44 కోట్లతో 55 గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు ● 45 రోజుల్లో ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తికి ఆదేశం : మంత్రి సవిత


2 లో

బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాల విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోంది. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు రూ.20.29 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

# నదులు అనుసంధానం చేస్తాం

- ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత కూటమి సర్కారుదే
- డిమాండ్ ఆధారిత పంటలు రైతన్నలు సాగు చేయాలి
- ఇతర దేశాలకూ రైతులు ఎగుమతి చేయాలి
- వైఎస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రిలో సీఎం చంద్రబాబు
- పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

కడప : ఎన్ని ఇబ్బందులు వచ్చినా నదులు అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ప్రజావేదిక నుంచి అన్నదాతా సుఖీభవ–పీఎం కిసాన్ 2వ విడత నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చానని, నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారని సీఎం అన్నారు. కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేసి మహానాడు ద్వారా కడప గడ్డ మీద టీడీపీ సత్తా ఏంటో నిరూపించారని సీఎం చంద్రబాబు కొనియాడారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చామని అసలు హామీల అమలు సాధ్యమేనా అని కొంత మంది ప్రశ్నించారని అన్నారు. కానీ సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామని చెప్పారు. ఇప్పటి వరకు 46.85 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున జమ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని కానీ ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉండే చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని సీఎం అన్నారు.



రైతుల అభివృద్ధి కోసం పంచసూత్రాలు: సాగు తీరు మారాలి వ్యవసాయం లాభసాటి కావాలి, ఇంకా అన్నదాతల బతుకులు మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రకృతి సేద్యంలో ఎవరు ముందుంటే వారిదే భవిష్యత్తు అని చెప్పారు. అలానే రైతుల అభివృద్ధి కోసం పంచసూత్రాలు తీసుకొచ్చామని, వాటిని అమలు చేస్తే రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వివరించారు. నేనూ రైతు బిడ్డనే మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడినని సీఎం అన్నారు. పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే రైతుకు ఇబ్బందులు వస్తాయని రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలని, అలా అయితేనే రైతులకు ఆదాయం వస్తుందని సీఎం వ్యాఖ్యానించారు. విధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే నాడు పొత్తు పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అలానే



ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనేది నా సంకల్పమని వివరించారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరితో పాటు అనేక నదులు ఉన్నాయని, నదుల అనుసంధానం ద్వారా అన్ని రిజర్వాయర్లలో నీళ్లు నింపగలిగితే ఒక ఏడాది వర్షం పడకపోయినా బ్యాలెన్స్ అవుతుందని తెలిపారు. అన్ని చెరువులు నింపాలి, భూగర్భ జలాలు పెంచాలి, భూమిని ఒక జలాశయంగా మార్చాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూమిపై మనం చూసిన దైవ స్వరూపం
# శ్రీ సత్యసాయి బాబా




పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఈ భూమిపై మనకు తెలిసిన,మనం చూసిన దైవ స్వరూపం శ్రీ సత్య సాయిబాబా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి బాబా శతవర్ష వేడుకలలో భాగంగా బుధవారం పుట్టపర్తి ప్రశాంతి నిల యంలోని హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ లవ్ ఆల్ సర్వ్ ఆల్ హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్ అనేది శ్రీసత్యసాయి మనకు చూపిన దారి అని అన్నారు.విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంతోషం అనే భావనతో ఆయన జీవించారని, ్భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఇవాళ ఆయన శతజయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి దాన్నే బోధించి ఆచరించి ఫలితం చూపించారనారు. ప్రేమ ఒక్కటే మతం, హృదయం ఒక్కటే భాష, మానవత్వమే కులం, అన్నిచోట్లా దైవం ఉందని బోధించారని, నాస్తికుల్ని సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారన్నారు.వేర్వేరు దేశాలు వేర్వేరు ప్రాంతాల ప్రజలను మనో దర్శనంతో ప్రభావితం చేశారనీ, మానవ సేవే మాధవ సేవ అనే ఆయన భావనతో శ్రీ సత్యసాయి భక్తులు మానవాళికి సేవలు అందిస్తున్నారన్నారు. భక్తుల్ని ఎంతో ప్రేమగా 'బంగారూ' అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుందని, బాబాతో నాకు ఎన్నో అనుభవాలు ఉన్నాయన్నారు. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు నాతో చర్చించారని, విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందించారన్నారు. 102 సత్యసాయి విద్యాలయాలు,60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయని, సూపర్ స్పెషాలిటీ, జనరల్ ఆస్పత్రులు, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలందుతున్నాయనీ, రాయల సీమ ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రశాంతి నిలయాన్ని తాకట్టుపెట్టి అయినా ప్రాజెక్టును పూర్తి చేయాలనుకున్నారు. ఈ విషయం తెలిసి భక్తులు ముందుకు వచ్చి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చారన్నారు.రూ.550 కోట్లు ఖర్చు పెట్టి ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలు, 30 లక్షలకు పైగా జనాభాకు నీరిచ్చారనీ, చెన్నై డ్రింకింగ్ వాటర్ మోడర్నైజేషన్ స్కీంకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. సత్యసాయి స్ఫూర్తిని, ఆయన చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనీ, రాష్ట్రప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అనంతరం శ్రీ సత్యసాయి స్మారక తపాలా బిళ్లల్ని విడుదల చేసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేశారు.

# ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తులు

తిరుమల, మేజర్ న్యూస్, నవంబర్ 19 : కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో రాష్ట్రీయ సేవా సమితి తిరుపతి, చిత్తూరు, కడప, అనంతపురం, తిరుత్తణి ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాలల్లో ఖాళీగానున్న ప్రత్యేక ఉపాధాయుల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకటరత్నం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి, అనంతపురం, కడప, చిత్తూరు ప్రత్యేక పాఠశాలలో ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులు ఒక్కొక్కటి తిరుత్తణి ప్రత్యేక పాఠశాలలో -2 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టులకు స్పెషల్ ఎడ్యుకేషన్ బీఎడ్, (ఎంఆర్ అండ్ ఐడీ), ఆర్సీఐలో నమోదు తప్పని సరిగా ఉన్నవారు అర్హులని తెలిపారు. అలాగే తిరుపతి, చిత్తూరు ప్రత్యేక పాఠశాలల్లో ఒక్కొక్కటి చొప్పున ప్రైమరీ టీచర్ల పోస్టులు, కడప–2. తిరుత్తణి ప్రత్యేక పాఠశాలలో–3 ప్రైమరీ టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్(ఎంఆర్అండ్ ఐడీ), ఆర్‌సీఐలో నమోదు తప్పనిసరిగా ఉన్న వారు అర్హులని తెలిపారు. అలాగే తిరుపతి, అనంతపురం, చిత్తూరు తిరుత్తణి ప్రత్యేక పాఠశాలలు, తిరుపతి ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలో ఒక్కొక్క స్పీచ్ థెరపిస్ట్(పార్టైం) పోస్టులు ఉన్నాయని తెలిపారు. డిప్లొమా ఇన్ హియరింగ్, ల్యాంగ్వేజ్ అండ్ స్పీచ్ లేదా బీఎస్సీ(ఏఎస్ఎల్పీ) ఆర్సీఐలో నమోదు తప్పనిసరి చేసిన వారు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆర్సీఐ) గుర్తింపు తప్పనిసరిగా ఉన్న అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల్లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను ప్రధాన కార్యదర్శి, రాష్ట్రీయ సేవా సమితి(రాస్), అన్నమయ్య మార్గ్, ఎయిర్ బైపాస్ రోడ్డు, తిరుపతి, ఆంధ్రప్రదేశ్–517502కు పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 0877–2242404ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

## ఇక్కడకు వస్తే బంగారూ అని
# బాబా పిలచినట్లుగా అన్పిస్తుంది




పుట్టపర్తి.మేజర్ న్యూస్:– ప్రశాంతి నిలయం ప్రశాంతతకు ఆలయం ఇక్కడికి వచ్చినప్పుడల్లా "బంగారు" అని బాబా గారు నన్ను పిలిచినట్లుగా అనిపిస్తుంది అని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన మధ్యలోనే ఉంటారన్నారు.శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ బాలీవుడ్ సినీనటి ఐశ్వర్యరాయ్ బచ్చన్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఈరోజు కేవలం వేడుక కాదు, ఇది లోతైన, దైవిక కృతజ్ఞతా క్షణం. ప్రేమ, సేవ, శాశ్వతమైన విలువల ద్వారా మానవాళిని మార్చిన వందేళ్ల పవిత్ర ప్రయాణం అని అన్నారు

# మారేడుమిల్లిలో మరో ఎన్ కౌంటర్

- ఎదురు కాల్పులలో ఏడుగురు హతం
- మృతుల్లో మావోయిస్ట్ కీలక నేతలు అజాద్, దేవ్ జీ
- మరి కొందరు మావోయిస్టుల పరారీ
- మీడియాకు వివరాలు వెల్లడించిన ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. బుధవారం తెల్లవారుజామున భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ ఉన్నట్లు సమాచారం. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా ధ్రువీకరించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు అందాల్సి ఉందని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదన్నారు. అల్లూరి జిల్లా జి.ఎం. వలస సమీపంలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతమైనట్లు వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు అజాద్, దేవీ ఉన్నట్లు ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ లడ్డా తెలిపారు. కొన్నాళ్లుగా కేంద్ర బలగాలతో పాటు వివిధ రాష్ట్రాల పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన హిడ్మా.. మంగళవారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ లోని మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్ కౌంటరులో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో హిడ్మా భార్య రాజక్క తోపాటు మరో నలుగురు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఘటన మరువక ముందే మరో ఎన్ కౌంటరు చోటు చేసుకుంది. ఏడుగురు మావోయిస్టుల మృతితోపాటు మరి కొందరు మావోయిస్టులు ఉన్నారని, వారంతా పారిపోయారని తెలిపారు. ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం : "ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి కదలికలను గమనిస్తున్నాం. నవంబరు 17న ఒక ఆపరేషన్ లాంచ్ చేశాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మా మద్వితో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. మరోవైపు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మందిని అరెస్టు చేశాం. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజినల్ కమిటీ మెంబర్లు ఐదుగురు, ఏరియా కమిటీ మెంబర్లు 19 మంది ఉన్నారు. ప్రజలకు ఎక్కడా హాని జరగకుండా ఈ అరెస్టులు చేశాం. దొరికిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు కూడా స్వాధీనం చేసుకున్నాం. మంగళవారం జరిగిన మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ తర్వాత కొందరు మావోయిస్టులు పారిపోయారు. వారిని కూడా పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయి" అని ఏడీజీ తెలిపారు.

ఎదురుకాల్పుల్లోనే హిడ్మా మృతి : " జర్నలిస్టులకు హిడ్మా లేఖ రాయడం గురించి తెలియదు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే చనిపోయారు. ఆయన్ను పట్టుకున్నాక చంపారనే విషయంలో వాస్తవం లేదు. మావోయిస్టు రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నాం. మావోయిస్టుల ప్లాన్ ఏంటో, కానూరులో ఎందుకున్నారో దర్యాప్తు చేస్తున్నాం. త్వరలో చాలా మంది లొంగిపోతారు. అరెస్టుల వల్ల భయపడాల్సిన అవసరం లేదు. ఛత్తీస్‌గఢ్‌లో చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మావోయిస్టులు వెళ్తున్నారు. ఈక్రమంలో వారు



పట్టుబడుతున్నారు" అని ఏడీజీ తెలిపారు. కాగా మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా ఎన్ కౌంటరు తర్వాత సంచలన అంశాలు బయటికి వస్తున్నాయి. లొంగిపోయే ప్రయత్నాల్లో ఉండగానే హిడ్మా, అతని భార్య ఎన్ కౌంటర్ అయ్యారు. కొద్దిరోజుల క్రితమే ఆయుధాలను అడవిని వదిలేసి హిడ్మా జనజీవ స్రవంతిలో కలవాలనుకున్నారు. ఈలోపే ఏపీ పోలీసుల కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ మడవి హిడ్మా హతమయ్యారు. కొద్దిరోజుల క్రితం చత్తీస్ట్ బస్తర్ ఉన్న ఒక విలేఖరికి హిడ్మా లేఖ రాశారు.. ఆయుధాలు విడిచే ముందు తాను కొన్ని అంశాలపై చర్చించాలనుకున్నట్లు జర్నలిస్టుకు రాసిన ఆ లేఖలో పేర్కొన్నారు. తమ భద్రతకు భరోసా కల్పిస్తే సరెండర్ అయ్యేందుకు సిద్ధం అన్నట్లు ఆ లేఖ సారాంశం ఉంది. లొంగుబాటుకు సంబంధించి ఎక్కడ.? ఏ ప్రదేశం అన్నది నిర్ణయించాల్సి ఉందని ఆ లేఖలో హిడ్మా పేర్కొన్నారు. తనను కలిసేందుకు ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిందిగా ఆ జర్నలిస్టును హిడ్మా కోరారు. హిడ్మా నవంబర్ 10 న ఈ లేఖ రాసినట్లు ఆలస్యంగా బయటపడింది.. అయితే అందరూ లొంగిపోయేందుకు సిద్ధంగా లేరని సైతం ఆ లేఖలో పేర్కొన్నారు. తన ఆలోచనలతోపాటు నిర్ణయాలపై వీడియో రిలీజ్ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు విలేఖరికి రాశారు. నాలుగైదు రోజుల్లో హిందీతో పాటు తెలుగులోనూ ఒక ఆడియో స్టేట్మెంట్ ఇవ్వనున్నట్లు కూడా ఆ లేఖలో ఉంది. ఆయుధాలు విడిచే ముందు కొన్ని అంశాలు చర్చించాలని కోరారు. అయితే ఇవి జరగక ముందుఈ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది.

# దేవ్ జీపై రూ.1.50 కోట్ల రివార్డు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నక్సల్ సంస్థలో అగ్ర స్థానంలో ఉన్న, రూ. కోటిన్నర (1.5 కోట్లు) రివార్డు కలిగిన దేవ్‌జీ గురించి తెలుసుకుందాం. తిప్పిరి తిరుపతి అలియాస్ కుమా దాదా అలియాస్ దేవజీ అలియాస్ చేతన్ అలియాస్ సంజీవ్ అలియాస్ సుదర్శన్ అలియాస్ రమేష్. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నక్సల్ నాయకుడు బసవరాజు మరణం తర్వాత నక్సల్ సంస్థ తిప్పిరి తిరుపతి అలియాస్ దేవజీని కొత్త జనరల్ సెక్రటరీగా నియమించింది. ఆయన వయస్సు సుమారు 64 సంవత్సరాలు. ఎస్సీ (మాదిగ) కులానికి చెందిన దేవ్‌జీ, ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుకున్నారు. తెలంగాణలోని జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, అంబేద్కర్ నగర్ ఆయన స్వస్థలం. ఆయన ఇతర పేర్లు దేవోజీ, దేవన్న. నక్సల్ సంస్థలో సుదీర్ఘకాలం పనిచేసిన దేవ్‌జీపై అనేక భారీ దాడులకు, కార్యకలాపాలకు నాయకత్వం వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయన కేంద్ర మిలిటరీ కమిషన్‌కు ప్రధాన నాయకుడిగా పనిచేశారు. దక్షిణ భారతదేశంలో నక్సల్ కార్యకలాపాలను విస్తరించడంలో, గోవా నుండి కేరళ వరకు ఒక గెరిల్లా జోన్‌ను సృష్టించడంలో కీలక పాత్ర పోషించారు.

# బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రూ.20.29 కోట్లు మంజూరు
- రూ.16.85 కోట్లతో 922 బీసీ హాస్టళ్లలో
- రూ.3.44 కోట్లతో 55 గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు
- 45 రోజుల్లో ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తికి ఆదేశం : మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాల విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోంది. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు రూ.20.29 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను 45 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించినట్లు ఆమె వెల్లడించారు. ఈ మేరకు బుధవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాల విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇప్పటికే నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు. పరిశుద్ధమైన తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం రూ.20.29 కోట్లు మంజూరు చేశామన్నారు. వాటిలో 922 బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు రూ.16.85 కోట్లు విడుదల చేశామన్నారు. 109 ఎంజేపీ గురుకులాలకు గానూ 54 గురుకులాల్లో ఇప్పటికే ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన 55 గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల



కోసం రూ.3.44 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఆయా గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ రాబోయే 45 రోజుల్లో పూర్తి చేయాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి మాధవీలతను ఆదేశించినట్లు మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## మద్యం కేసులోని ముగ్గురు
# నిందితులకు బెయిల్ రద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం కుంభకోణం కేసు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందనప్ప లకు డీఫాల్ట్ బెయిల్ మంజూరుచేస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఆ ముగ్గురి బెయిల్ రద్దు చేసింది. ఈ నెల 26వ తేదీ లోగా ఈ ముగ్గురు కోర్టు ముందు సరెండర్ కావాలని ఆదేశించింది. రెగ్యులర్ బెయిల్ పిటీషన్లను ఏసీబీ కోర్టులో దాఖలు చేసుకోవాలని సూచించిన హైకోర్టు.. వాటిని విచారించాలని ఏసీబీ కోర్టును ఆదేశించింది. మద్యం కుంభకోణం కేసు నిందితులు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవింద నప్పలకు డీఫాల్ట్ బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. వీరికి ఈ తరహా బెయిల్ ఇవ్వటం పైన సీఐడీ వేసిన పిటిషన్ ను అనుమతించింది. సిట్ దాఖలు చేసిన చార్జిషీట్, సప్లిమెంటరీ చార్జిషీట్ అసంపూర్తిగా ఉన్నాయనే కారణంతో మద్యం కుంభకోణం కేసు నిందితులు ధనుంజయ్‌రెడ్డి(ఏ31), కృష్ణమోహన్‌రెడ్డి(ఏ32), బాలాజీ గోవిందప్ప(ఏ33)లకు ఏసీబీ కోర్టు ఈ నెల 6న పొరపాటున డీఫాల్ట్ బెయిల్ మంజూరు చేసిందని, ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ సీఐడీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది. ఈ వ్యాజ్యాలు విచారణకు వచ్చాయి. సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. నిర్దిష్ఠ సమయంలోగా ఛార్జ్ షీట దాఖలు చేసామని వివరించారు. డీఫాల్ట్ బెయిల్ మంజూరుకు సంబంధించి రీతు చాబ్రియా వర్సెస్ యునియన్ ఆఫ్ ఇండియా కేసు లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఆధారం చేసుకొని ఏసీబీకోర్టు నిందితులకు డీఫాల్ట్ బెయిల్ మం జూరు చేసిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుత కేసుకు ఆ ఉత్తర్వులు వర్తించవని కోర్టుకు నివేదించారు. చార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం సీఆర్పీసీ సెక్షన్ 309 కింద నిందితుల రిమాండ్‌ను ఏసీబీ కోర్టు ఎప్పటికప్పుడు పొడిగిస్తూ వస్తోందన్నారు. నిందితుల కు డీఫాల్ట్ బెయిల్ పొందే వీలులేకుండా చేసేందు కు చార్జిషీట్ దాఖలు చేశామా? లేదా బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 187 ప్రకారం నిర్దిష్ట గడువులోగా చార్జిషీట్ వేశామా? అనే విషయంపై లోతైన విచారణ అవసరమని పేర్కొన్నారు.

# మెడికల్ సీట్ల కేటాయింపు ప్రకటన విధానంలో మార్పు

- మొదట ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- పీజీ సీట్ల ప్రవేశాలకు అమలు చేయనున్న హెల్త్ యూనివర్శిటీ



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, నవంబర్ 19 : వివిధ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల తుది జాబితాలను ప్రకటించే ముందు ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అధికారులను ఆదేశించారు. తద్వారా అర్హులైన విద్యార్థులు సీట్లు పొందకుంటే వారు యూనివర్శిటీకి తమ అభ్యంతరాలను తెలియజేసే అవకాశం కలుగుతుందని మంత్రి వివరించారు. ఇటీవల ముగిసిన గవర్నమెంట్ కోటా ఎంబిబిఎస్ ప్రవేశాల జాబితాల ప్రకటన తుదిదశలో కొందరు విద్యార్థులు తమకన్నా నీట్ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన వారికి సీట్లు కేటాయించారని అభ్యంతరాలు తెలిపారు. దానికి కారణమైన సాంకేతిక లోపాలను గుర్తించి విశ్వవిద్యాలయ అధికారులు తగు సవరణలు చేయటం జరిగింది. తత్ఫలితంగా సీట్లు పొందినట్లుగా ప్రకటించబడిన వారు ప్రవేశార్హత కోల్పోయి నిరాశకు గురైన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలు మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి రాగా, నివారణోపాయంగా మొదట ప్రొవిజనల్ జాబితాలు ప్రకటించి, వాటిపై అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిశీలించిన తర్వాతే తుది జాబితాలను విడుదల చేయాలని ఆదేశించారు. అభ్యంతరాలను స్వీకరించడానికి తగు సమయం ఇవ్వాలని కూడా మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో ప్రస్తుతం జరుగుతున్న పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ మొదటగా ప్రొవిజనల్ జాబితాలు ప్రకటిస్తుంది. బిడిఎస్, ఇతర కోర్సుల ప్రవేశాలకు కూడా ఈ విధానాన్ని అవలంబిస్తారు.

సూర్య
విజయవాడ
గురువారం
20 నవంబర్ 2025
4
సంపాదకీయం
suryaeditpage@gmail.com

## నక్సలిజం పై ఉక్కుపాదం!

రాజ్యాంగబద్ధ పాలనపై విశ్వాసం లేకుండా, హింసాత్మక మార్గాన్ని అనుసరిస్తున్న మావోయిస్టు ఉద్యమం దేశ అంతర్గత భద్రతకు, అభివృద్ధికి దశాబ్దాలుగా తీవ్ర సవాలు విసురుతోంది. ముఖ్యంగా గిరిజనప్రాంతాల్లో అమాయక ప్రజలను, భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని ఈ గ్రూపులు పాల్పడుతున్న దాడులు దేశ సమగ్రతకు, స్థిరత్వానికి ఆటంకం కలిగిస్తున్నాయి. మావోయిస్టుల హింస, ఆయా ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా, సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను దారుణంగా దిగజారుస్తోంది. విద్య, వైద్యం, రోడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనను కూడా అడ్డుకుంటూ వారు ఆ ప్రాంతాలను చీకటిలో ఉంచుతున్నారు. ఈ నేపథ్యంలో, హింసను ఏమాత్రం సహించబోమని కేంద్ర ప్రభుత్వం పదేపదే స్పష్టం చేసింది.

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దార్శనిక నాయకత్వంలో, దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక పటిష్టమైన ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా, ఒకవైపు భద్రతా దళాల ఆధునికీకరణ మరియు కఠిన ఆపరేషన్లు ముమ్మరం చేయబడ్డాయి. భద్రతా బలగాల పటిష్ఠ ఆపరేషన్ల ఫలితంగానే, మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత హిడ్మా వంటి కీలక నేతలు ఎన్కౌంటర్లలో హతమవడం జరిగింది. ఈ విజయాలు, దండకారణ్యం ప్రాంతంలో మావోయిస్టు నాయకత్వానికి, వారి కార్యకలాపాలకు కోలుకోలేని దెబ్బ తీశాయి. హింసా మార్గాన్ని విడిచిపెట్టని వారికి భద్రతా దళాల బుల్లెట్లే సమాధానం చెబుతాయని అమిత్ షా గట్టిగా హెచ్చరించడం ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోంది. నక్స ల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య గణనీయంగా తగ్గడం, హింసాత్మక ఘటనలు 70% పైగా తగ్గడం అనేది ఈ వ్యూహం యొక్క స్పష్టమైన విజయంగా పరిగణించబడుతోంది.గతంలో, ఛత్తీస్గఢ్లోని బీజాపూర్ మరియు నారాయణపూర్ జిల్లాల సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్కౌంటర్లలోమావోయిస్టు సుప్రీం కమాండర్లలో ఒక రైన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరియు తెలంగాణ మావోయిస్టు పార్టీ సెక్రటరీ బడే చొక్కారావు అలియాస్ దామోదర్ వంటి కీలక నేతలు హతమయ్యారు. వీరితో పాటు, కోటి రూపాయల పైగా రివార్డులు ఉన్న కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గజ్రాల రవి, చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి మరియు జారఒడ్కు చెందిన అగ్ర నేత సహదేవ్ సోరెన్ అలియాస్ ప్రవేశ్ కూడా వివిధ ఆపరేషన్లలో మృతి చెందారు. ఇలాంటి వరుస విజయాలు, ఆపరేషన్ కగార్ వంటి కార్యక్రమాల ద్వారా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దార్శనికతతో కూడిన వ్యూహం ఫలించిందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ కీలక నేతల మరణాలు మరియు లొంగుబాట్లు, మావోయిస్టుల నాయకత్వ శ్రేణిని పూర్తిగా బలహీనపరిచాయి మరియు హింసాత్మక ఉద్యమాన్ని అంతం చేసే దిశగా దేశం చారిత్రక విజయాన్ని నమోదు చేస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మరోవైపు, కేంద్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో లొంగిపోయిన మావోయిస్టుల కోసం సమగ్ర పునరావాస పథకాలను అమలు చేస్తోంది. హింసా మార్గాన్ని విడిచిపెట్టి, రాజ్యాంగంపై విశ్వాసం ఉంచి, జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్న మాజీ నక్సలైట్లను ప్రభుత్వం సాదరంగా స్వాగతిస్తోంది. ఈ పథకాల ద్వారా లొంగిపోయినవారికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 50,000 వరకు అందిస్తారు. అంతేకాక, వారు తమ జీవితాన్ని గౌరవప్రదంగా తిరిగి ప్రారంభించడానికి వీలుగా నెలవారీ స్టైపెండ్, వారి తలపై ఉన్న రివార్డు మొత్తాన్ని అందించడం, వృత్తి నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు, మరియు వ్యవసాయ భూమి కొనుగోలుకు సహాయం వంటి అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. లొంగిపోయినవారు ఎటువంటి భయం లేకుండా, దేశ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు వీలుగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. హింసను వీడి వచ్చిన వారికి లభిస్తున్న ఈ మద్దతు, ప్రభుత్వ దృఢ సంకల్పానికి, అదే సమయంలో వారి భవిష్యత్తుపై ఉన్న బాధ్యతకు అద్దం పడుతోంది. నక్సలిజాన్ని తుదముట్టించడానికి భద్రత, అభివృద్ధి, పునరావాసం అనే ఈ త్రిముఖ వ్యూహాన్ని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోంది.

మావోయిస్టుల హింస వల్ల దేశంలోని పలు వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి కుంటుపడింది. విద్య, ఆరోగ్యం, రవాణా వంటి మౌలిక వసతులు లేకపోవడం, ఆయా ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను దారుణంగా దిగజార్చింది. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారి మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం భద్రత, అభివృద్ధి , మరియు పునరావాసం అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగుతోంది. నక్సలిజాన్ని కేవలం చట్టం, శాంతి భద్రతల సమస్యగా మాత్రమే కాకుండా, అభివృద్ధి లేమి సమస్యగా కూడా గుర్తించి, ఆ ప్రాంతాలకు ప్రగతి వెలుగులు అందించేందుకు కేంద్రం కృషి చేస్తోంది.నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం మరియు హింసకు తావు లేకుండా అభివృద్ధిని వేగవంతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇందుకోసం, సెక్యూరిటీ రిలేటెడ్ ఎక్స్పెండీచర్ పథకం కింద రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నారు. వీటితోపాటు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రత్యేక సహాయం కింద వేల కోట్ల రూపాయలను కేటాయించి, గ్రామ స్థాయి-ంలో అభివృద్ధి పనులను చేపట్టారు. ముఖ్యంగా, నక్సల్స్ ప్రచారం చేసే ప్రతికూల భావజాలాన్ని ఎదుర్కోవడానికి మరియు స్థానిక ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడానికి, విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారించారు.

నక్సలైట్ల ప్రాబల్యాన్ని తగ్గించడానికి, వారి కార్యకలాపాలను అడ్డుకోవడానికి రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులు అత్యంత కీలకంగా మారాయి. గత దశాబ్ద కాలంలో, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి పథకాల ద్వారా, ఈ ప్రాంతాల్లో వేలాది కిలోమీటర్ల కొత్త రోడ్లను నిర్మించారు. ఈ రహదారులు కేవలం రవాణా సౌకర్యాన్ని పెంచడమే కాకుండా, భద్రతా బలగాలు సులభంగా లోతట్టు ప్రాంతాలకు చేరుకోవడానికి మరియు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడానికి మార్గం సుగమం చేశాయి.మావోయిస్టుల భావజాల ప్రచారాన్ని అడ్డుకోవడానికి మరియు పరిపాలనను మెరుగుపరచడానికి మొబైల్ టవర్ల ఏర్పాటును ప్రభుత్వం వేగవంతం చేసింది. అనేక మారుమూల గ్రామాల్లో కొత్తగా సెల్ఫోన్ టవర్లు ఏర్పాటు కావడంతో, ప్రజలు ప్రభుత్వ సేవలను, సమాచారాన్ని సులభంగా పొందగలుగుతున్నారు.నక్సలిజం ప్రభావిత ప్రాంతాలలో విద్యను ప్రోత్సహించడానికి, ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్లను నిర్మించారు. ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచడానికి జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద శిబిరాలు, కొత్త ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. కిష్టంపేట వంటి గతంలో నక్సల్స్ ప్రభావిత గ్రామాలు కూడా పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలతో ఆదర్శ గ్రామాలుగా రూపాంతరం చెందడం, ప్రభుత్వ కృషికి నిదర్శనం.ఈ అభివృద్ధి పనుల ద్వారా, ఒకప్పుడు భయం, అభద్రతతో ఉన్న ప్రాంతాలు ఇప్పుడు ప్రగతి బాట పడుతున్నాయి. భద్రతా దళాల విజయాలు మరియు కేంద్రం యొక్క అభివృద్ధి కార్యక్రమాలు, నక్సలిజాన్ని భారత దేశం నుంచి పూర్తిగా నిర్మూలించాలనే మోదీ ప్రభుత్వ లక్ష్యాన్ని బలోపేతం చేస్తున్నాయి.

మావోయిస్టు హింసపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కఠినమైన, బహుముఖ వ్యూహం విజయవంతమవుతోందని గత కొన్నేళ్ల పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. మోస్ట్ వాంటెడ్ అగ్రనేత హిడ్మా వంటి కీలక మావోయిస్టుల ఎన్కౌంటర్లు, ఆ సంస్థ నాయకత్వానికి, కార్యకలాపాలకు కోలుకోలేని దెబ్బ కొట్టాయి. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారి పటిష్టమైన మార్గదర్శకత్వంలో, భద్రతా దళాలు నిర్వహిస్తున్న వ్యూహాత్మక ఆపరేషన్ల ఫలితంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఒకవైపు హింసను అణిచివేస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పన (రోడ్లు, టెలికాం) ద్వారా ఈ ప్రాంతాలకు ప్రగతి వెలుగులు ప్రసరింపజేయడం, ప్రజల విశ్వాసాన్ని తిరిగి గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషిస్తోంది. అంతేకాక, లొంగిపోయిన మావోయిస్టులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి అమలు చేస్తున్న పునరావాస విధానాలు హింసా మార్గాన్ని విడిచిపెట్టేవారి సంఖ్యను పెంచుతున్నాయి. భద్రత, అభివృద్ధి, పునరావాసం అనే ఈ త్రిముఖ వ్యూహం ద్వారా, దేశ అంతర్గత భద్రతను పటిష్టం చేయడంలో మరియు భారత దేశాన్ని నక్సల్ రహిత దేశంగా మార్చడంలో అమిత్ షా నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం యొక్క నిబద్ధత తిరుగులేనిదని నిరూపితమవుతోంది.




# ప్రమాదంలో భారత వాణిజ్యరంగం

■ అమెరికా తదితర దేశాలు కొత్త సుంకాల విధింపు ■ భారత ఎగుమతులు గణనీయంగా తగ్గుముఖం ■ దేశంలోకి దిగుమతులు పెరగడంతో వాణిజ్య లోటు ■ అధిక ద్రవ్యోల్బణం తో పెరిగిన వడ్డీ రేట్లు ■ వాణిజ్య లోటును తగ్గించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు

తేజస్వి
హైదరాబాద్

గత రెండు త్రైమాసికాలుగా భారత దేశ వస్తువుల ఎగుమతుల రంగం సవాళ్లను ఎదుర్కొంటోంది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న మందగమనం, అమెరికా వంటి కీలక దేశాలు విధిస్తున్న కొత్త సుంకాల కారణంగా భారత ఎగుమతులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. అదే సమయంలో, దేశంలోకి దిగుమతులు పెరగడంతో, భారత్ యొక్క వాణిజ్య లోటు రికార్డు స్థాయికి చేరుకుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా కరెంట్ ఖాతా లోటు (కరెంట్ అకౌంట్ డెఫిసిట్)పై తీవ్ర ఒత్తిడిని పెంచుతోంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ ప్రమాదకరమైన ధోరణిని స్పష్టం చేస్తున్నాయి. గత మూడు ఆర్థిక సంవత్సరాలలో భారత్ యొక్క విదేశీ వాణిజ్య పరిస్థితిని పరిశీలిస్తే, ఎగుమతుల్లో స్వల్ప క్షీణత, దిగుమతుల్లో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వస్తువుల ఎగుమతులు 451.07 బిలియన్ల డాలర్లుగా నమోదయ్యాయి. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చేసరికి ఈ ఎగుమతుల విలువ స్వల్పంగా తగ్గి 437.10 బిలియన్ల డాలర్లుగా ఉంది, ఇది సుమారు మూడు శాతం క్షీణతను సూచిస్తుంది. ఇక దిగుమతుల విషయానికి వస్తే, 2022-23లో 715.97 బిలియన్ల డాలర్లుగా ఉన్న దిగుమతులు, 2023-24లో 675.45 బిలియన్ల డాలర్లకు తగ్గినప్పటికీ, ఎగుమతుల కంటే దిగుమతుల విలువే అధికంగా ఉంది. దీని ఫలితంగా 2022-23లో 264.90 బిలియన్ల డాలర్లగా ఉన్న వాణిజ్య లోటు, 2023-24లో 238.35 బిలియన్ల డాలర్లకు తగ్గింది.

అయితే, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో (ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు) వస్తువుల ఎగుమతులు 220.12 బిలియన్ల డాలర్లుగా, దిగుమతులు 375.11 బిలియన్ల డాలర్లుగా నమోదయ్యాయి. దీంతో ఈ కాలంలో వాణిజ్య లోటు 154.98 బిలియన్ల డాలర్లుగా ఉంది. ఇక ఇటీవల విడుదలైన మాసపు గణాంకాలను గమనిస్తే, పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. 2025 అక్టోబరు నెలలో వస్తువుల ఎగుమతులు ఏకంగా 11.8 శాతం మేర పడిపోయాయి. అదే సమయంలో, దిగుమతులు 16.6 శాతం పెరిగాయి. ఈ ఒక్క నెలలోనే వాణిజ్య లోటు రికార్డు స్థాయిలో 41.68 బిలియన్ల డాలర్లకు పెరిగింది.

**ప్రమాదానికి దారితీస్తున్న కారణాలు :** ఎగుమతుల క్షీణత మరియు వాణిజ్య లోటు పెరుగుదలకు అనేక అంశాలు దోహదపడుతున్నాయి. ఈ అంశాలన్నీ భారత ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి.

**ప్రపంచ ఆర్థిక మందగమనం :** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మందగమనం భారత ఎగుమతులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపు తోంది. అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన వడ్డీ రేట్లు మరియు భౌగోళిక రాజకీయ అనిశ్చితి (ముఖ్యంగా యుద్ధాలు, వాణిజ్య వివాదాలు) కారణంగా ప్రధాన అంతర్జాతీయ మార్కెట్లలో కొనుగోలు శక్తి తగ్గింది. ఈ దేశాల్లోని వినియోగదారులు తమ ఖర్చులను తగ్గించుకోవడంతో, భారతీయ ఉత్పత్తులకు ఉండే డిమాండ్ గణనీయంగా పడిపోయింది.దీని ఫలితంగా, భారతదేశం నుంచి అత్యధికంగా ఎగుమతి అయ్యే కీలక రంగాలైన వస్త్రాలు మరియు రత్నాలు-ఆభరణాల రంగాలపై ప్రభావం అధికంగా ఉంది. అమెరికా, యూరప్ వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి ఆర్డర్లు తగ్గడంతో, ఈ రంగాల ఎగుమతుల విలువ పడిపోయింది. ఈ రంగాలు భారీ సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పిస్తాయి కాబట్టి, ఎగుమతుల తగ్గుదల నేరుగా ఉద్యోగ కల్పనపై మరియు దేశీయ ఉత్పత్తి రంగంపై భారాన్ని పెంచుతోంది.ముఖ్యంగా, భారతదేశం యొక్క అత్యంత ముఖ్యమైన ఎగుమతి రంగాలలో ఒకటైన ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతులు కూడా దెబ్బతిన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తికి సంబంధించిన డిమాండ్ తగ్గడం వల్ల, యంత్రాలు, పరికరాలు, లోహపు ఉత్పత్తుల ఎగుమతి గణాంకాలు ప్రతికూలతను చూపించాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్థిరత్వం తిరిగి వచ్చే వరకు, భారతీయ ఎగుమతులు ఈ మందగమనం నుంచి కోలుకోవడం కష్టమని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అమెరికా సుంకాల ప్రభావం :** ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగ మార్కెట్లలో ఒకటైన అమెరికా వంటి కీలక ఎగుమతి గమ్యస్థానాలు కొత్తగా విధిస్తున్న లేదా పెంచుతున్న సుంకాలు (టారిఫ్లు) భారతీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. అమెరికా తన దేశీయ పరిశ్రమలకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతో లేదా వాణిజ్యపరమైన విభేదాల కారణంగా ఈ సుంకాలను పెంచడం వల్ల, భారతీయ ఉత్పత్తుల తుది ధర అమెరికా మార్కెట్లో పెరుగుతోంది. భారతీయ వస్తువుల ధరలు పెరగడం వల్ల, అవి చైనా, వియత్నాం వంటి ఇతర ఆసియాదేశాల నుంచి దిగుమతి అయ్యే అదే రకమైన ఉత్పత్తులతో పోటీ పడటం కష్టమవుతోంది. ముఖ్యంగా తక్కువ మార్జిన్ ఉండే తయారీ ఉత్పత్తుల విషయంలో ఈ పోటీతత్వం కోల్పోవడం వల్ల, అమెరికన్ కొనుగోలుదారులు భారతీయ ఉత్పత్తుల నుంచి చౌకైన ప్రత్యామ్నాయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది భారత ఎగుమతిదారుల లాభాలను తగ్గించి, ఆర్డర్ల రద్దుకు దారితీస్తోంది. ఈ సుంకాల ప్రభావం కేవలం అమెరికాకే పరిమితం కాకుండా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు కూడా రక్షణాత్మక వాణిజ్య విధానాలను (ప్రొటెక్షనిస్ట్ పాలసీలు) అవలంబించేందుకు ప్రేరేపిస్తోంది. దీని వల్ల భారతీయ ఎగుమతిదారులు అనేక వాణిజ్య అవరోధాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ సమస్యను అధిగమించడానికి, ప్రభుత్వం అమెరికా వంటి దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరపడం, లేదా ఇతర దేశాలలో కొత్త మార్కెట్లను అన్వేషించడం అనివార్యంగా మారింది.

**బంగారం దిగుమతి :** ఎగుమతుల్లో క్షీణత ఒక వైపు ఉండగా, దిగుమతులు అనూహ్యంగా పెరగడానికి ప్రధాన కారణం ఇటీవలి త్రైమాసికాల్లో బంగారం దిగుమతి విలువలో వచ్చిన భారీ పెరుగుదల. ముఖ్యంగా దీపావళి వంటి పెద్ద పండుగల సీజన్లలో బంగారం, వెండి మరియు విలువైన లోహాలకు దేశీయంగా డిమాండ్ అధికంగా ఉంటుంది. ఈ డిమాండ్ను తీర్చడానికి భారతీయ వ్యాపారులు భారీ మొత్తంలో విదేశాల నుంచి బంగారాన్ని దిగుమతి చేసుకుంటారు.బంగారం అనేది విలువైన వస్తువు కాబట్టి, దాని దిగుమతి విలువ ఒక్కసారిగా పెరిగితే, అది దేశం యొక్క మొత్తం దిగుమతి బిల్లును విపరీతంగా పెంచుతుంది. పండుగల డిమాండ్ కారణంగా అక్టోబర్ నెలలో ఈ బంగారం దిగుమతి విలువ విపరీతంగా పెరిగి, దేశం యొక్క వాణిజ్య లోటును రికార్డు స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించింది. బంగారం దిగుమతులు నాన్-ఎసెన్షియల్ (అనావశ్యక) దిగుమతులుగా పరిగణించబడుతున్నప్పటికీ, సాంస్కృతిక డిమాండ్ కారణంగా వీటిని తగ్గించడం కష్టమవుతోంది.ఈ బంగారం దిగుమతుల ప్రభావం కేవలం వాణిజ్య లోటుపై మాత్రమే కాకుండా, దేశం యొక్క విదేశీ మారక ద్రవ్య నిల్వలపై కూడా భారాన్ని పెంచుతుంది. దేశం నుంచి ఎటువంటి ఎగుమతి లాభం లేకుండానే, విదేశీ కరెన్సీని వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవడం వల్ల, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ అనూహ్య లోటును సమతుల్యం చేయడానికి ప్రభుత్వం బంగారానికి దిగుమతి సుంకాన్ని పెంచడం వంటి చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాల్సిన అవసరం ఉంది.

**ఎగుమతిదారులపై వడ్డీ భారం :** దేశీయంగా ఉన్న అధిక వడ్డీ రేట్లు భారతీయ ఎగుమతిదారులకు మరింత ఆర్థిక భారాన్ని పెంచుతున్నాయి. వస్తువులను ఉత్పత్తి చేయడానికి, ప్రాసెసింగ్ చేయడానికి మరియు రవాణా చేయడానికి ఎగుమతిదారులు బ్యాంకుల నుంచి వర్కింగ్ క్యాపిటల్ లోన్లు (కార్యకలాపాలకు సంబంధించిన రుణాలు) తీసుకుంటారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి వడ్డీ రేట్లను పెంచిన ప్రతిసారీ, ఈ రుణాల పై వడ్డీ రేట్లు కూడా పెరిగి, ఎగుమతిదారులపై భారం పెరుగుతుంది. ఎగుమతిదారులపై ఈ వడ్డీ భారం పెరగడం వల్ల వారి ఉత్పాదకత వ్యయం (కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్) పెరుగుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో ఇతర దేశాల ఉత్పత్తులతో పోటీ పడాలంటే, ధరలు తక్కువగా ఉండాలి. అధిక వడ్డీ వ్యయం కారణంగా, భారతీయ ఎగుమతిదారులు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించలేక, పోటీలో వెనుకబడిపోతున్నారు. ఇది అంతర్జాతీయ మార్కెట్లో ధరల యుద్ధంలో భారత ఉత్పత్తులు ఓడిపోవడానికి దారితీస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వం ఎగుమతిదారులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలి. ఉదాహరణకు, ఎగుమతి కార్యకలాపాలకు సంబంధించిన రుణాలపై వడ్డీ రేటును తగ్గించడం లేదా వడ్డీ సమానత్వ పథకం కింద మరింత ఎక్కువ సబ్సిడీని అందించడం వంటి చర్యలు తీసుకోవాలి. ఎగుమతిదారులు తమ వ్యయాలను తగ్గించుకోగలిగితేనే, అంతర్జాతీయ మార్కెట్లో తమ పోటీతత్వాన్ని నిలబెట్టుకుని, దేశ ఎగుమతుల క్షీణతను అరికట్టగలుగుతారు.

**వాణిజ్య సంస్కరణలు :** భారతదేశ ఎగుమతులను పెంచడానికి మరియు వాణిజ్య లోటును తగ్గించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొన్ని కీలకమైన సంస్కరణలను అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ సంస్కరణలు స్వల్పకాలికంగానూ, దీర్ఘకాలికంగానూ ఉండి, అంతర్జాతీయ పోటీని ఎదుర్కొనేలా ఎగుమతిదారులకు మద్దతుగా ఉండాలి.

**1. ఎగుమతిదారులకు ఆర్థిక భారం తగ్గింపు :** ఎగుమతిదారులు తమ వస్తువులను ఉత్పత్తి చేయడానికి తీసుకునే రుణాలపై ఉన్న వడ్డీ భారాన్ని తగ్గించాలి. ప్రస్తుతం ఉన్న వడ్డీ సమానత్వ పథకం పరిధిని విస్తరించడం లేదా ఆ పథకం కింద ఇచ్చే రాయితీ శాతాన్ని పెంచడం తక్షణ కర్తవ్యం. ఇది ఎగుమతిదారుల ఉత్పాదకత వ్యయాన్నితగ్గించి, అంతర్జాతీయ మార్కెట్లో ధరల విషయంలో పోటీ పడేందుకు వీలు కల్పిస్తుంది.ఎగుమతిదారులు చెల్లించే వివిధ స్థానిక పన్నులు, సుంకాల రీఫండ్లను వేగవంతం చేయాలి. ఆర్.ఓ.డి.టి.ఇ.పి. పథకం కింద రీఫండ్ ప్రక్రియను మరింత సరళతరం చేసి, త్వరితగతిన వారికి చెల్లింపులు అందేలా చూడాలి. నిధులు సకాలంలో అందడం వల్ల ఎగుమతిదారులు తమ కార్యకలాపాలను ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా కొనసాగించగలుగుతారు. అంతర్జాతీయ వాణిజ్యం కోసం అయ్యే రవాణా (లాజిస్టిక్స్) వ్యయం భారతదేశంలో అధికంగా ఉంది. లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడానికి ఓడరేవుల వద్ద మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, కస్టమ్స్ క్లియరెన్స్ ప్రక్రియను డిజిటలైజ్ చేయడం, మరియు దేశీయ సరుకు రవాణా కోసం మల్టీమోడల్ కనెక్టివిటీని (రైలు, రోడ్డు, జల మార్గాలను అనుసంధానించడం) ప్రోత్సహించడం అత్యవసరం.

**2. మార్కెట్ మరియు ఉత్పత్తి విస్తరణ :** అమెరికా మరియు యూరోపియన్ మార్కెట్లలో మందగమనం లేదా సుంకాల సమస్యలు ఎదురైనప్పుడు, ఇతర దేశాలలో మార్కెట్లను బలంగా అన్వేషించాలి. ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను వేగంగా పూర్తి చేయడం, ఆయా దేశాలలో భారతీయ ఉత్పత్తులకు మార్కెటింగ్ మద్దతు ఇవ్వడం ద్వారా ఎగుమతుల గమ్యాలను విస్తరించాలి.

ఇంజినీరింగ్, వస్త్రాల వంటి సాంప్రదాయ ఎగుమతి వస్తువులతో పాటు, కొత్త డిమాండ్ ఉన్న వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, మరియు హై-టెక్ ఉత్పత్తుల ఎగుమతిని పెంచడానికి ప్రత్యేక ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకాలను ఈ రంగాలకు విస్తరించాలి. దీనివల్ల ప్రపంచ విలువ గొలుసులలో (గ్లోబల్ వాల్యూ చైన్స్) భారతదేశ పాత్ర పెరుగుతుంది. వాణిజ్య ప్రక్రియను సులభతరం చేయడానికి 'సింగిల్ విండో సిస్టం' (ఒకే చోట అనుమతులు) ను సమర్థవంతంగా అమలు చేయాలి. ఎగుమతి అనుమతులు, ధృవీకరణలు మరియు డాక్యుమెంటేషన్ ప్రక్రియను పూర్తిగా ఆన్లైన్ చేసి, మానవ ప్రమేయాన్ని తగ్గించడం ద్వారా కాలయాపనను నివారించాలి.

**3. దిగుమతుల నిర్వహణ - దేశీయ ఉత్పత్తి ప్రోత్సాహం :** అధిక వాణిజ్య లోటుకు కారణమవుతున్న బంగారం దిగుమతులను నియంత్రించడానికి దిగుమతి సుంకాన్ని పెంచడం లేదా బంగారం రీసైక్లింగ్ విధానాలను ప్రోత్సహించడం వంటి చర్యలు చేపట్టాలి. పండుగల సీజన్లో దిగుమతులను ముందుగానే అంచనా వేసి, సరఫరాను నిర్వహించాలి.

కీలకమైన ముడిసరుకుల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించాలి. ఉదాహరణకు, ఎలక్ట్రానిక్స్ తయారీలో ఉపయోగించే సెమీకండక్టర్లు లేదా ఫార్మాస్యూటికల్స్లో ఉపయోగించే క్రియాశీల ఔషధ పదార్థాలు వంటి వాటిని మేడ్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దేశీయంగానే ఉత్పత్తి చేయడానికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

అంతర్జాతీయ మార్కెట్లో పోటీని తట్టుకోలేని లేదా మందగమనం వల్ల నష్టపోయిన ఎగుమతి సంస్థలకు ఉపాధి కల్పన అనుసంధాన పథకాల ద్వారా సహాయం అందించాలి. ఎగుమతి రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికులకు ఇతర రంగాలలో ఉపాధి దొరికేలా శిక్షణ కార్యక్రమాలను విస్తరించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడాలి.

ఎగుమతులను పెంచడానికి మరియు దిగుమతులను నియంత్రించడానికి అవసరమైన వాణిజ్య సంస్కరణలను ప్రభుత్వం ఆలస్యం చేస్తే, దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా స్థూల ఆర్థిక స్థిరత్వంపై తీవ్రమైన మరియు దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలు పడతాయి. ఎగుమతుల క్షీణత కొనసాగి, దిగుమతులు యథాతథంగా పెరిగితే, వాణిజ్య లోటు మరింత పెరిగి, ఆర్థిక వ్యవస్థకు పెను ప్రమాదాన్ని సృష్టిస్తుంది. ఈ ప్రతికూల ధోరణి కొనసాగితే, ముందుగా దేశం యొక్క కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) భారీగా పెరిగే ప్రమాదం ఉంది. దేశానికి విదేశీ ద్రవ్యం వచ్చే మార్గం తగ్గి, విదేశాలకు చెల్లించాల్సిన మొత్తం పెరిగితే, ఈ లోటుపై ఒత్తిడి అనివార్యం. ఈ లోటు విపరీతంగా పెరిగితే, దేశీయ మార్కెట్లో విదేశీ ద్రవ్యం (డాలర్ల) లభ్యత తగ్గిపోతుంది.

దీని తక్షణ పరిణామం ఏమిటంటే, భారతీయ కరెన్సీ అయిన రూపాయి విలువ పతనమవుతుంది. రూపాయి బలహీనపడటం వల్ల దేశంలోకి దిగుమతి చేసుకునే ప్రతి వస్తువు %-% ముఖ్యంగా చమురు, యంత్రాలు మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు %-% విపరీతంగా పెరిగిపోతాయి. ఈ అధిక దిగుమతి వ్యయం దేశంలో ధరల పెరుగుదలను మరింత ఉధృతం చేస్తుంది. రూపాయి బలహీనపడటం కేవలం ఆర్థిక అంశమే కాకుండా, దేశం యొక్క ఆర్థిక స్థిరత్వంపై అంతర్జాతీయ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని కూడా తగ్గిస్తుంది, ఇది సుదూర ఆర్థిక లక్ష్యాలను దెబ్బతీస్తుంది.సంస్కరణలను అమలు చేయడంలో ఆలస్యం జరిగితే, ఎగుమతిదారులపై అధిక వడ్డీ భారం కొనసాగడం, సకాలంలో పన్ను రిఫండ్లు అందకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కాకపోతే, అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ ఉత్పత్తుల పోటీతత్వం పూర్తిగా దెబ్బతింటుంది. చిన్న, మధ్య తరహా ఎగుమతి సంస్థలు ఆర్థిక ఒత్తిడిని తట్టుకోలేక మూతపడతాయి లేదా తమ కార్యకలాపాలను కుదించుకోవాల్సి వస్తుంది. ఎగుమతులకు ముఖ్యమైన వస్త్రాలు, రత్నాలు, ఆభరణాల వంటి అధిక కార్మికులు పనిచేసే రంగాలపై ఈ ప్రభావం అత్యధికంగా ఉంటుంది. ఎగుమతి యూనిట్లు మూతపడటం లేదా ఉత్పత్తిని తగ్గించడం వల్ల లక్షలాది మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది, ఇది సామాజిక అస్థిరతకు దారితీయవచ్చు.

వాణిజ్య లోటు విపరీతంగా పెరిగి, కరెంట్ ఖాతా లోటుపై ఒత్తిడి పెరిగితే, అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు భారతదేశం యొక్క క్రెడిట్ రేటింగ్ను తగ్గించే అవకాశం ఉంటుంది. క్రెడిట్ రేటింగ్ తగ్గడం వల్ల, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకునే ప్రమాదం ఉంటుంది. పెట్టుబడులు వెనక్కి పోవడం, కొత్త పెట్టుబడులు రాకపోవడం వంటి పరిణామాలు దేశంలో మూలధన లభ్యతను తగ్గిస్తాయి. ఇది దేశీయంగా కొత్త ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పన మరియు పరిశోధనలపై పెట్టుబడుల ప్రవాహాన్ని నిలిపివేస్తుంది. తద్వారా, ప్రపంచ ఆర్థిక వేదికపై భారతదేశ ఆర్థిక ప్రతిష్ట దెబ్బతిని, దేశ భవిష్యత్తు వృద్ధి రేటు కుంటుపడుతుంది.ఈ ప్రతికూల పరిస్థితులను నివారించడానికి, ప్రభుత్వం తక్షణమే ఎగుమతిదారుల ప్రోత్సాహకాలపై మరియు దిగుమతుల నిర్వహణపై దృష్టి సారించాలని ఆర్థిక నిపుణులు బలంగా హెచ్చరిస్తున్నారు. గత రెండు త్రైమాసికాలుగా భారత ఎగుమతులు తగ్గుముఖం పట్టడం, అదే సమయంలో బంగారం వంటి వస్తువుల దిగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా రూపాయి విలువపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ ప్రమాదకర ధోరణిని తిప్పికొట్టడానికి, అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న మందగమనం మరియు అమెరికా సుంకాల వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా, ప్రభుత్వం తక్షణమే వాణిజ్య సంస్కరణలను అమలు చేయాలి. ఎగుమతిదారులపై వడ్డీ భారాన్ని తగ్గించడం, పన్ను రీఫండ్లను వేగవంతం చేయడం, కొత్త మార్కెట్లను అన్వేషించడం మరియు దిగుమతులను నియంత్రించడం వంటి చర్యలను వేగవంతం చేయకపోతే, దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగి, స్థూల ఆర్థిక స్థిరత్వం దెబ్బతినే ప్రమాదం ఉంది. అందువల్ల, ఎగుమతిదారుల ప్రోత్సాహం మరియు సామర్థ్యం పెంపుదలపై కేంద్రం దృష్టి సారించడం అత్యవసరం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జేన్ స్ట్రీట్ కేపిటల్ పై సెబీ చర్యలు తీసుకోవాల్సిందే




● జేన్ స్ట్రీట్ ట్రేడింగ్ ఉదంతంతో బైటపడ్డ మోసాలు ● ముందుగా ప్రోగ్రామ్ చేసిన అల్గోరిథమిక్ ట్రేడింగ్ వ్యూహం ● ఈ వ్యూహాల ద్వారా మొత్తం ?43,289 కోట్ల లాభాలను సాధించిన జేన్ స్ట్రీట్ ● వైఫల్యం నియంత్రణా వ్యవస్థలోని లోపాలు బహిర్గతం ● కఠిన నియంత్రణ చర్యలు సెబి తీసుకోవాల్సిన అవసరం

అశోక్ గుంటుక
9908144099

భారత స్టాక్ మార్కెట్లో సామాన్య మదుపరులకు ఆర్థిక వ్యవహారాలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల అంతర్గత కుట్రలు మరియు ట్రేడింగ్ మోసాలు తరచూ గుర్తించబడకుండా జరిగిపోతుంటాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన జేన్ స్ట్రీట్ కేపిటల్ ఉదంతం ఇలాంటి ఒక ఉదాహరణ. న్యూయార్క్లో ప్రధాన కార్యాలయం కలిగిన ఈ ప్రైవేట్ అంతర్జాతీయ ఫైనాన్షియల్ ట్రేడింగ్ సంస్థ, హై-ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ మరియు అల్గోరిథమిక్ ట్రేడింగ్లో నిపుణత కలిగి ఉంది. ఒక నిమిషంలో వేలాది ఆర్డర్లను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో, 2024 నాటికి జేన్ స్ట్రీట్ వార్షిక టర్నోవర్ సుమారు 17 ట్రిలియన్ డాలర్లు (₹1,400 లక్షల కోట్లకు పైగా) గా నమోదైంది.

**జేన్ స్ట్రీట్ ట్రేడింగ్ ఉదంతం -వివరాలు :** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి ) విచారణ ప్రకారం, జూలై 2023 నుండి మార్చి 2025 వరకు జేన్ స్ట్రీట్ భారత మార్కెట్లో అనుబంధ సంస్థల ద్వారా కార్యకలాపాలు నిర్వహించి, నిఫ్టీ మరియు బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్లను తాత్కాలికంగా పెంచడం మరియు తగ్గించడం ద్వారా ఆప్షన్ మార్కెట్లను దుర్వినియోగం చేసింది. ఉదాహరణకు, 2024 డిసెంబరులో ఒక ఉదయం నిఫ్టీ ఇండెక్స్ కొన్ని నిమిషాల్లో 140 పాయింట్లు ఎగబాకి, మళ్లీ పడిపోయిన ఘటన గుర్తించబడింది. ఇది ముందుగా ప్రోగ్రామ్ చేసిన అల్గోరిథమిక్ ట్రేడింగ్ వ్యూహం వల్ల సంభవించినట్లు సెబి నిర్ధారించింది. 2025 ఫిబ్రవరి 13 ఒక చీకటి రోజుగా నిలిచింది. నిఫ్టీ 754 పాయింట్లు (-3.4%) మరియు బ్యాంక్ నిఫ్టీ 1,812 పాయింట్లు (-4.2%) పతనం కాగా, లక్షలాది రిటైల్ పెట్టుబడిదారులు భారీ నష్టాలు చవిచూశారు. వివిధ బ్రోకరేజ్ ప్లాట్ఫారమ్లలో ఆ రోజు 12.4 లక్షల ఆప్షన్ బాయింగ్ ఖాతాలు ట్రేడింగ్లో పాల్గొన్నాయి. వీరిలో 8.2 లక్షల మంది ₹10,000 కంటే ఎక్కువ నష్టపోగా, 63,000 మంది ₹1 లక్షకు పైగా నష్టపోయారు. ఆప్షన్ మార్కెట్ నుండి ₹2,970 కోట్ల ప్రీమియం విలువ నాశనమైంది.సెబి అంచనా ప్రకారం, జేన్ స్ట్రీట్ ఈ వ్యూహాల ద్వారా మొత్తం ₹43,289 కోట్ల లాభాలను సాధించింది, ఇందులో ₹36,502 కోట్లు చట్టవిరుద్ధమని గుర్తించబడింది. జూలై 2025 ఇంటరిమ్ ఆర్డర్లో ₹4,843.57 కోట్లు నేరుగా చట్టవిరుద్ధ లాభాలుగా నిర్ధారించబడ్డాయి. ఈ కుట్రలో 11 ఫ్రంట్ ఎంటిటీలు మరియు 3 విదేశీ ఫండ్ హౌస్లు పాల్గొన్నట్లు సెబి వెల్లడించింది.

**సెబి చర్యలు మరియు జేన్ స్ట్రీట్ స్పందన :** జూలై 3, 2025న సెబి, జేన్ స్ట్రీట్ ఇండియా గ్రూప్ మరియు దాని అనుబంధ సంస్థలపై తాత్కాలిక నిషేధం విధించి, స్టాక్ ఆప్షన్ ట్రేడింగ్ను నిలిపివేసింది మరియు నాలుగు ప్రధాన సంస్థల బ్యాంక్, డీమాట్ ఖాతాలను ఫ్రీజ్ చేయమని ఆదేశించింది. జనవరి 2023 నుండి మార్చి 2025 వరకు ఇండెక్స్ ఆప్షన్స్ ద్వారా సాధించిన లాభాలు ₹43,289 కోట్లు కాగా, ఇతర సెగ్మెంట్లలో ₹7,687 కోట్ల నష్టాలతో నికర లాభం ₹36,502 కోట్లుగా నమోదైంది.

జేన్ స్ట్రీట్ తమ ట్రేడింగ్ కార్యకలాపాలు సెబి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని, అల్గోరిథమిక్ స్ట్రాటజీలు ముందుగా అనుమతి పొందినవేనని వాదించింది. జూలై 21, 2025న సంస్థ ₹4,843.57 కోట్లను ఎస్క్రో ఖాతాలో డిపాజిట్ చేయడంతో సెబి నిషేధాన్ని ఎత్తివేసింది, కానీ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ లను ఈ సంస్థ కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని ఆదేశించింది. ఈ విషయమై ఈ సంస్థ సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసింది, మరియు విచారణలు కొనసాగుతున్నాయి.

**నియంత్రణా వైఫల్యాలు మరియు సవాళ్లు :** ఈ కుట్రను ముందుగా గుర్తించడంలో సెబి వైఫల్యం నియంత్రణా వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేసింది. రోజుకు వందల టెరాబైట్ల ట్రేడింగ్ డేటాను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, సెబి వద్ద ఎఫ్ పి ఐ మరియు రిటైల్ మానిటరింగ్ కోసం తక్కువ సంఖ్యలో అధికారులు మాత్రమే ఉన్నారు. టెక్నాలజీ ఆధారిత మోసాలను సమర్థవంతంగా గుర్తించేందుకు అధునాతన నిఘా వ్యవస్థలు అవసరం. అయితే, సెబి ఇప్పుడు అల్గోరిథమిక్ ట్రేడింగ్పై కఠిన నియంత్రణలను ప్రవేశపెడుతోంది. ముందస్తు అనుమతి పొందిన అల్గో కోడ్ల వినియోగం, రియల్-టైమ్ ఆడిట్ ట్రయిల్స్, షెల్ సంస్థల స్క్రీనింగ్ వంటి మార్గదర్శకాలు ముసాయిదా దశలో ఉన్నాయి. అదనంగా, వీక్లీ ఎక్స్పైరీలను పరిమితం చేయడం మరియు మార్జిన్ అవసరాలను పెంచడం వంటి చర్యలు చేపడుతోంది.

**సామాన్య రిటైల్ పెట్టుబడిదారులపై ప్రభావం :** ఈ మోసం వల్ల అత్యధికంగా నష్టపోయినవారు రిటైల్ ట్రేడర్లు. 2022 నుండి 2024 మధ్య ఆర్థిక సంవత్సరాలలో 93% రిటైల్ ట్రేడర్లు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ లో నష్టాలు చవిచూశారు, మొత్తం ₹1.06 లక్షల కోట్ల నష్టాలు సంభవించాయి. ఈ ఘటన ఆప్షన్ ట్రేడింగ్ వంటి హై-రిస్క్ రంగాలలో అవగాహన లేకుండా పెట్టుబడి పెట్టడం యొక్క ప్రమాదాలను హైలైట్ చేస్తుంది.

**పాఠాలు మరియు భవిష్యత్తు చర్యలు :** జేన్ స్ట్రీట్ కేసు టెక్నాలజీ ఆధారిత మోసాలు భారీ ఆర్థిక నష్టాలకు దారితీయగలవని స్పష్టం చేస్తుంది. ₹43,289 కోట్ల లాభాలు దేశంలో 15 ప్రధాన ఆరోగ్య స్కీమ్ను సమానమని పరిశోధకులు అంచనా వేశారు, ఇది కేవలం మార్కెట్ మోసం కాకుండా, ప్రజాధనంపై దాడిగా పరిగణించబడుతుంది. సామాన్య రిటైల్ పెట్టుబడిదారులు ఆప్షన్ ట్రేడింగ్ వంటి రంగాలలో ప్రవేశించే ముందు మార్కెట్ అవగాహన మరియు విద్యను పెంచుకోవాలి. సెబి వంటి నియంత్రణ సంస్థలు అధునాతన టెక్నాలజీ నిఘా వ్యవస్థలను అమలు చేయాలి. లేకపోతే, భవిష్యత్తులో ఇలాంటి మోసాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఈ ఘటన భారత స్టాక్ మార్కెట్లో కఠిన నియంత్రణలు మరియు పెట్టుబడిదారుల విద్యకు అవసరమైన డిమాండ్ను లేవనెత్తింది.జేన్ స్ట్రీట్ ట్రేడింగ్ ఉదంతం భారత మార్కెట్లో అల్గోరిథమిక్ ట్రేడింగ్ యొక్క దుర్వినియోగాన్ని బహిర్గతం చేసింది. సెబి యొక్క చర్యలు సానుకూలమైనప్పటికీ, నియంత్రణా వ్యవస్థలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలను నివారించడానికి, టెక్నాలజీ ఆధారిత నిఘా, కఠిన నిబంధనలు, మరియు మదుపరులలో అవగాహన పెంపొందించడం అత్యవసరం.



నిజమైన జ్ఞానులు బ్రతుకుతున్న వారి కోసం గాని, గతించిన వారి కోసం గాని దుఃఖించరు." శ్రీకృష్ణుడు



"ప్రతివాళ్లూ ఎప్పుడో ఒకప్పుడు వైఫల్యాన్ని ఎదుర్కొని తీరాలి." రతన్ టాటా



"తెలుగు వారి సంస్కృతిని, వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి." దాశరథి కృష్ణమాచార్య

# ట్రిబ్యునల్స్ పెండింగ్ కేసులపై ప్రభుత్వానికీ బాధ్యత

● ట్రిబ్యునల్స్ చట్టంపై సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ●కీలక నిబంధనల కొట్టివేత
● సవరణల తో కేంద్రం కొత్త నిబంధనలు రూపొందించిందని వెల్లడి

న్యూఢిల్లీ : ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021లోని పలు కీలక నిబంధనలను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇవన్నీ ట్రిబ్యునళ్లలో సభ్యుల నియామకాలు, పదవీకాలాలు, పదవీ నిబంధనలతో ముడిపడిన నిబంధనలు కావడం గమనార్హం. ఆయా రూల్స్లో స్వల్ప మార్పులతో కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్ను తీసుకొచ్చినందున, పాత రూల్స్ను కొట్టివేశామని దేశ సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్లతో కూడిన ధర్మాసనం ఈమేరకు తీర్పు ఇచ్చింది. తాము కొట్టివేసిన 'ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021'లోని నిబంధనలు అధికారాల విభజన సూత్రాలకు, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు విఘాతం కలిగించేలా ఉన్నాయని బెంచ్ వ్యాఖ్యానించింది. అలాంటి రూల్స్ను ట్రిబ్యునల్స్ చట్టంలో తిరిగి చేర్చకూడదని పేర్కొంది.

**ట్రిబ్యునల్స్లోని పెండింగ్ కేసులపై కీలక వ్యాఖ్య :** "వివిధ ట్రిబ్యునల్స్లో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం బాధ్యత కేవలం న్యాయవ్యవస్థదే కాదు. ఈ బాధ్యతను ప్రభుత్వంలోని ఇతర విభాగాలు కూడా పంచుకోవాల్సిన అవసరం ఉంది. ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టంలోని పలు నిబంధనలను గతంలో పలు తీర్పుల సందర్భంగా సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో శాసనబద్ధ మార్గంలో ఆయా నిబంధనల్లో పార్లమెంటు మార్పులు,చేర్పులు చేసింది. సుప్రీంకోర్టు కొట్టివేసిన పాత నిబంధనల్లో మార్పులు చేసి, కొత్త నిబంధనలను కేంద్ర సర్కారు అమల్లోకి తీసుకొచ్చింది. ఆ రెండింటిని పోల్చి చూశాకే, ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021లో ఉన్న ఆచరణ యోగ్యం కాని, రాజ్యాంగబద్ధంకాని పాత నిబంధనలను ఇప్పుడు కొట్టివేశాం" అని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు.

**ఆ ట్రిబ్యునళ్లలో పదవీ కాలాలపై కొత్త ఆదేశాలు :** ఆదాయపు పన్ను అప్పీళ్ల ట్రిబ్యునల్ (ఐటీఏటీ), కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ అప్పీళ్ల ట్రిబ్యునల్ (సీఈఎస్టీఏటీ)లలో ఉన్న సభ్యులు 62 ఏళ్ల వరకు కొనసాగొచ్చని గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పునరుద్ధరించింది. అయితే ఆయా ట్రిబ్యునళ్ల ఛైర్పర్సన్లు లేదా అధ్యక్షులు 65 ఏళ్లు నిండే వరకు పదవుల్లో కంటిన్యూ కావచ్చని తెలిపింది. ఈ తీర్పుతో ముడిపడిన పూర్తి వివరాలు అధికారికంగా విడుదల కావాల్సి ఉంది.

**తీర్పు నేపథ్యం ఇదీ :** ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021 ద్వారా పలు అప్పీళ్ల ట్రిబ్యునళ్లను రద్దు చేశారు. దీంతో ఫిల్మ్ సర్టిఫికేషన్ అప్పీళ్ల ట్రిబ్యునల్ వంటివి రద్దయ్యాయి. ఆ చట్టం ద్వారా ట్రిబ్యునల్స్ నిర్వహణ విధానాలు, నియామకాలు, పదవీ కాలాలు వంటి అంశాలకు సంబంధించిన నిబంధనలను సవరించారు. అయితే ఈ చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ నిర్వహించిన దేశ సర్వోన్నత న్యాయస్థానం, తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు నవంబరు 11న ప్రకటించింది. ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టంలోని పలు నిబంధనలను గతంలో పలు తీర్పుల సందర్భంగా సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో శాసనబద్ధ మార్గంలో ఆయా నిబంధనల్లో పార్లమెంటు మార్పులు,చేర్పులు చేసింది. ఈ అంశంపై తాజాగా బుధవారం తీర్పును వెలువరించింది.




**గిరిజన శ్మశాన వాటిక కబ్జా కేసు:** బంగాల్ సర్కారుకు సుప్రీం నోటీసులు

బంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. శతాబ్దాల చరిత్ర కలిగిన తమ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసేందుకు ఓ ప్రైవేటు కంపెనీ యత్నిస్తోందంటూ ఈస్ట్ మెదినీపూర్కు చెందిన అత్యంత నిరుపేద గిరిజన వర్గం ప్రజలు దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారి పిటిషన్ను విచారించిన సుప్రీంకోర్టు, దీనిపై నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలని రాష్ట్ర సర్కారుకు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషనర్లకు ఉపశమనం ఇచ్చేందుకు నిరాకరిస్తూ ఈ ఏడాది జులై 17న కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈమేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది.

## 21వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల

చేసిన ప్రధాని మోడీ




న్యూఢిల్లీ : ప్రకృతి వ్యవసాయంలో భారత్ ప్రపంచానికి హబ్గా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. ఇది స్వదేశీ విధానమని, సంప్రదాయంగా వస్తోందని మోదీ వివరించారు. రైతులు ఏడాదికి ఒక ఎకరం చొప్పున క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని పిలుపునిచ్చారు. తమిళనాడులోని కోయంబత్తూర్లో పర్యటించిన ప్రధాని మోదీ, పీఎం- కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి.'వాతావరణ మార్పులు,నేల సారం సమస్యలకు ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడే పరిష్కారం. అధిక రసాయనాలు, పురుగుమందుల వాడకంతో నేలసారం బాగా దెబ్బతింటోంది. మిల్లెట్స్ సూపర్ ఫుడ్. వాటిని రైతులు సాగు చేయాలి. రాబోవు సంవత్సరాల్లో భారత వ్యవసాయ రంగంలో అనేక భారీ మార్పులను చూడనున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ హబ్గా మారే దిశలో భారత్ పయనిస్తోంది. మన జీవవైవిధ్యం కొత్త రూపు సంతరించుకుంటోంది. దేశ యువత వ్యవసాయాన్ని ఆధునికమైన, విస్తృతి కలిగిన అవకాశంగా చూస్తున్నారు. దీనివల్ల దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుంది.' అని ప్రధాని మోదీ అన్నారు.అంతకుముందు తమిళనాడులోని కోయంబత్తూర్లో పర్యటించిన ప్రధాని మోదీ తొలుత రోడ్ షో నిర్వహించారు. అనంతరం దక్షిణ భారతదేశ ప్రకృతి వ్యవసాయ సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సులో స్టాళ్లను పరిశీలించిన మోదీ, రైతులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులు, పండించిన పంటలను పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడిన ఆయన ప్రకృతి వ్యవసాయం గురించి ఆరా తీశారు.

# జేడీయూ శాసనసభాపక్ష నేతగా నితీశ్



● బీజేపీ ఫ్లోర్ లీడర్గా సామ్రాట్ చౌదరీ ● బీజేపీ ఉప శాసనసభాపక్ష నేతగా విజయ్కుమార్ సిన్హా ఎన్నిక

పట్నా : జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ను బిహార్ శాసనసభాపక్షనేతగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు మంత్రి శ్రవణ్ తెలిపారు. మరోవైపు బీజేపీ శాసనసభాపక్షనేతగా మాజీ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ ఎన్నికయ్యారు. మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా ఉపశాసనసభాపక్షనేతగా ఎంపికయ్యారు. వీరిని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ఉత్తర్ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య తెలిపారు."బిహార్లో ఎన్డీఏ చారిత్రక విజయం సాధించింది. బిహార్ ప్రజలు ఎన్డీఏపై నమ్మకాన్ని పెట్టుకున్నారు. నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రధానమంత్రి మోదీ సహా ప్రముఖులు హాజరవుతారు. ఇది చాలా అద్భుతమైన విజయం, ఇంకా బాధ్యత కూడా పెరుగుతుంది. ఓట్ చోరీ పేరుతో మాట్లాడి బిహార్లో వారి పార్టీ అంతమైంది. త్వరలోనే బంగాల్, అసోం, తమిళనాడులో కూడా కనమరుగవుతుంది." అని

**కేంద్ర మంత్రి ఎచిరాగ్ పాసవాన్ అన్నారు :** అనంతరం కూటమిలోని పార్టీల నుంచి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఆయనను నాయకుడిగా ఎన్నుకోనున్నారు. నీతీశ్ కుమార్ సాయంత్రం గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ను కలిసి కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాలని అభ్యర్థిస్తారని జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా తెలిపారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయేలోని అన్ని పార్టీల మద్దతు లేఖను కూడా నీతీశ్ కుమార్ గవర్నర్కు సమర్పిస్తారని చెప్పారు. గురువారం పట్నాలోని గాంధీ మైదాన్లో 10వ సారి బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నీతీశ్తో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరుకానున్నారు. 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్లో నీతీశ్ నేతృత్వంలోని ఎన్డీయే 202 సీట్లను కైవసం చేసుకుంది. అంతకుముందు స్పీకర్ పదవితో సహా కీలక మంత్రి పదవుల కేటాయింపుపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. స్పీకర్ పదవి కోసం ఇరుపార్టీలు గట్టిగా పట్టుబట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. బీజేపీ ఏ పరిస్థితుల్లోనూ ఆ పదవిని దక్కించుకోవాలని నిశ్చయించుకున్నట్లు సమాచారం. గత అసెంబ్లీలో బీజేపీకి చెందిన నంద్కిశోర్ యాదవ్ స్పీకర్గా ఉన్నారు. జేడీయూ పార్టీకి చెందిన నరేంద్ర నారాయణ్ యాదవ్ డిప్యూటీ స్పీకర్గా వ్యవహరించారు. దీంతో మరోసారి స్పీకర్ పదవిని దక్కించుకోవాలని బీజేపీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే, మంత్రివర్గ కూర్పుపై భాగస్వామ్య పక్షాల మధ్య ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రతి ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పదవి ఫార్ములాకు ఎన్డీయేలోని పార్టీలు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ (89), జేడీయూలకు (85) భారీగా సీట్లు రావడంతో ప్రతి ఆరుగురు ఎమ్మెల్యేలకు ఓ మంత్రి పదవి కేటాయించానే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ ఫార్ములా ప్రకారం బీజేపీకి 15 లేదా 16, జేడీయూకు 14, ఎల్జేపీ (రామ్విలాస్) పార్టీకి మూడు, ఆర్ఎల్ఎం, హెచ్ఏఎంలకు ఒక్కోటి చొప్పున మంత్రిపదవులు లభించే అవకాశం ఉంది. కాగా, ఉప ముఖ్యమంత్రులు ఎందరు, ఎవరెవరికీ ఇస్తారనే విషయంపై ప్రస్తుతానికి ఎటువంటి సమాచారం లేదు.

## ఎనిమిది యుద్ధాలను ఆపా

● భారత్- పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని అడ్డుకున్నది నేనే
● ట్రంప్ మళ్లీ పాత పాట



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. తాను అధ్యక్షుడిగా మొత్తం ఎనిమిది యుద్ధాలను ఆపానని, అందులో భారత్- పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు కూడా ఉన్నాయని చెప్పారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్తో వైట్ హౌస్లో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.ట్రంప్ మాట్లాడుతూ, "ఈ ఆఫీస్లో మేము చాలా మంచిపనులు చేశాం. నేను ఎనిమిది యుద్ధాలను ఆపాను. ఇంకొకటి మాత్రమే మిగిలింది. అది కూడా పుతిన్తో. పుతిన్ నుంచి ఇంత ఆలస్యం అవుతుందని అనుకోలేదు. ఇండియా- పాకిస్థాన్ యుద్ధాన్ని కూడా మేమే ఆపాం. చాలా దేశాల నేతలు ఇక్కడకే వచ్చి శాంతి ఒప్పందాలు కుదుర్చుకున్నారు" అని అన్నారు.ట్రంప్ గతంలో కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. భారత్- పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్తతలు పెరిగినప్పుడు తాను జోక్యం చేసుకుని, వాణిజ్య సుంకాలను ఒత్తిడిగా ఉపయోగించానని తెలిపారు. కేవలం 24 గంటల్లో పరిస్థితిని సద్దుమణిగేలా చేశాను ఆయన పలుమార్లు చెప్పారు. అయితే ఆ వ్యాఖ్యలను భారత్ ఇప్పటికే పలు సందర్భాల్లో ఖండించింది. ఈసారి కూడా ట్రంప్ తన వ్యాఖ్యల్లో, భారత్ పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్లో భాగంగా పాక్ ఉగ్రశిక్షణ శిబిరాలపై చేసిన కచ్చితమైన దాడుల తర్వాత పరిస్థితి గట్టి ప్రమాద స్థాయికి చేరినా, తానే జోక్యం చేసుకుని యుద్ధం నివారించానని పేర్కొన్నారు.89 ఏళ్ల కింగ్ సల్మాన్ తరపున దాదాపు అన్ని ముఖ్య నిర్ణయాలను తీసుకుంటున్న 39 ఏళ్ల మొహమ్మద్ బిన్ సల్మాన్, ప్రస్తుతానికి సౌదీ అగ్ర నాయకుడిగా ఉన్నారు. 2018లో జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి హత్య ఘటన తర్వాత అమెరికా పర్యటనకు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత ఇదే ఆయన తొలి వైట్ హౌస్ సందర్శన. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య ఆర్థిక, రక్షణ సహకారం, ఇంధన భద్రత, ప్రాదేశిక పరిస్థితులు వంటి అంశాలపై చర్చ జరిగినట్టు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా ట్రంప్ మధ్య ఉన్న సాన్నిహిత్యం మళ్లీ స్పష్టమైంది. గతంలో ఈ ఏడాది మేలో ట్రంప్ సౌదీ రాజధాని రియాద్కు చేసిన పర్యటనలో కూడా క్రౌన్ ప్రిన్స్ ఆయనకు భారీ ఆతిథ్యం ఇచ్చారు. యుద్ధ విమానాల ఎస్కార్ట్, గోల్డెన్ స్వోర్డ్స్ గార్డ్ ఆఫ్ హానర్, అరేబియన్ గుర్రాలతో స్వాగతం వంటి విశేషాలు అప్పట్లో చర్చనీయాంశాలయ్యాయి.

**పుతిన్పై ట్రంప్ వ్యాఖ్యలు ఆసక్తికరం :** ట్రంప్ తన వ్యాఖ్యల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురించి కూడా మాట్లాడారు. "పుతిన్తో ఉన్న ఒక సమస్య మాత్రమే మిగిలింది. అది కూడా త్వరగా పరిష్కారమవుతుందని అనుకున్నా. కొంచెం ఆలస్యం అవుతోంది" అంటూ ప్రస్తావించటం విశేషం. రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం విషయాన్ని పరోక్షంగా సూచించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

**భారత ప్రతిస్పందన ఏమిటి?**

ట్రంప్ మాట్లాడినప్పుడల్లా భారత విదేశాంగ శాఖ గతంలో ఇచ్చిన సమాధానాన్ని గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది. "భారత్ పాకిస్థాన్ సమస్యలు ద్వైపాక్షికం. ఏ మూడో దేశం జోక్యం అవసరం లేదు" అనేది భారత్ స్థిరమైన ధోరణి. కాబట్టి ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై కూడా అదే స్పందన వచ్చే అవకాశం ఉన్నట్టు ఇప్పుడు నిపుణులు చెబుతున్నారు.

# అమెరికాకు నాటోయేతర అతిపెద్ద మిత్రదేశం సౌదీ

● యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్తో ద్వైపాక్షిక చర్చలు ● అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ : అమెరికాకు నాటోయేతర అతిపెద్ద మిత్రదేశంగా సౌదీ అరేబియాను పరిగణిస్తున్నట్లు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య రక్షణ, వాణిజ్య, భద్రతా సహకారాన్ని పెంపొందిస్తామని వెల్లడించారు. వాషింగ్టన్లోని వైట్ హౌస్లో సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్తో ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. సౌదీకి ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధమన్నారు. ఎఫ్-35 యుద్ధ విమానాల టెక్నాలజీ సౌదీ నుంచి చైనాకు లీక్ అవుతుందనే అభ్యంతరాలను తన ప్రభుత్వంలోని కొందరు లేవనెత్తినా పట్టించుకోకుండా ఈ డీల్కు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు చెప్పారు. ఈ సమావేశం సందర్భంగా ఎఫ్-35 ఫైటర్ జెట్ల విక్రయ డీల్పై అమెరికా, సౌదీ సంతకాలు చేయడం గమనార్హం. అమెరికా నుంచి దాదాపు 300 యుద్ధ ట్యాంకులనూ సౌదీ కొనబోతోంది. క్యాపిటల్ మార్కెట్లు, అరుదైన ఖనిజ నిక్షేపాల మార్కెట్లు, మనీలాండరింగ్ కట్టడి, ఉగ్రవాద సంస్థలకు ఫైనాన్సింగ్ను అడ్డుకోవడం వంటి అంశాలకు సంబంధించి కూడా అమెరికా-సౌదీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

**కషోగీ హత్య గురించి సల్మాన్కు ఏమీ తెలియదు :** ట్రంప్ 'సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఆదేశంతోనే 2018లో తుర్కియేలోని సౌదీ రాయబార కార్యాలయంలో 'వాషింగ్టన్ పోస్ట్' జర్నలిస్ట్ జమాల్ కషోగీ హత్య జరిగిందనే విషయాన్ని అమెరికా నిఘా వర్గాలు గుర్తించాయి కదా' అని విలేకరులు ప్రశ్నించగా ట్రంప్ బదులిచ్చారు. ఈ హత్యలో సల్మాన్ పాత్ర ఉందనే ఆరోపణలను అమెరికా ప్రెసిడెంట్ కొట్టిపారేశారు. కషోగీ హత్యను సౌదీ యువరాజుతో ముడిపెట్టడం అత్యంత వివాదాస్పద అంశమన్నారు. సల్మాన్ అంటే గిట్టని వాళ్లే ఇలాంటి ప్రచారం చేస్తున్నట్లు కనిపిస్తోందని అమెరికా ప్రెసిడెంట్ పేర్కొన్నారు. అసలు కషోగీ హత్య గురించి సల్మాన్కు ఏమీ తెలియదని ట్రంప్ కామెంట్ చేశారు. ఆ విషయాన్ని ఇంతటితో ఆపేస్తే బాగుంటుందని, తమ అతిథి సల్మాన్ను ఇబ్బందిపెట్టేలా ఇలాంటి ప్రశ్నలు అడగడం సరికాదన్నారు. ట్రంప్ పక్కనే కూర్చొని ఉన్న సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ దీనిపై స్పందిస్తూ, కషోగీ హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయించినట్లు వెల్లడించారు. అది అత్యంత బాధాకర ఘటన అని, పెద్ద తప్పిదమని పేర్కొన్నారు. అనంతరం ట్రంప్ కలుగజేసుకొని, సౌదీలో మానవ హక్కుల పరిరక్షణ కోసం సల్మాన్ చాలా చర్యలు చేపట్టారని, విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. కాగా, జమాల్ కషోగీ హత్య తర్వాత అమెరికాలో సల్మాన్ పర్యటించడం ఇదే తొలిసారి.

**అబ్రహం అకార్డ్స్లో చేరేందుకు మేం రెడీ, కానీ :** ఎంబీఎస్ ఇజ్రాయెల్తో స్నేహ బంధానికి సంబంధించిన అబ్రహం అకార్డ్స్ ఒప్పందాలపై సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఒప్పందాల్లో భాగం కావాలని తమకూ ఉందన్నారు. అయితే ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి 'రెండు దేశాల ఏర్పాటు' పరిష్కారాన్ని కనుగొనాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అబ్రహం అకార్డ్స్ కుదిరేందుకు అనుగుణమైన పరిస్థితులను నెలకొల్పే దిశగా ట్రంప్తో కలిసి పనిచేస్తానని సల్మాన్ తెలిపారు. పశ్చిమాసియాలోని అన్ని దేశాలతో తాము స్నేహ సంబంధాలను కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అమెరికాకు పెట్టుబడుల కేటాయింపును పెంచుతామని ఆయన తెలిపారు. ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చే ఏఐ, అడ్వాన్స్డ్ మెటీరియల్స్, ఇతర రంగాల్లోనూ పెట్టుబడులు పెడతామన్నారు. అమెరికాను తమ దీర్ఘకాలిక భాగస్వామిగా భావిస్తున్నట్లు సల్మాన్ చెప్పారు. భవిష్యత్తు మార్చే టెక్నాలజీలను ఆవిష్కరించే ప్రక్రియలో అమెరికాతో సౌదీ కలిసి పనిచేస్తుందన్నారు. అమెరికాను సంతోష పెట్టేందుకు తాము పెట్టుబడులు పెట్టడం లేదని, సౌదీ ఉజ్వల భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెడుతున్నామని ఆయన తేల్చి చెప్పారు. రాబోయే కొన్నేళ్లలో తాము సౌదీ మార్కెట్ కోసం 50 బిలియన్ డాలర్ల విలువైన సెమీకండక్టర్లను సమకూర్చుకుంటామన్నారు.

**ట్రంప్-సల్మాన్ :** పెట్టుబడుల సదస్సు వాషింగ్టన్లోని కెనడీ సెంటర్లో బుధవారం సాయంత్రం జరగనున్న పెట్టుబడుల సదస్సులో ట్రంప్, ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్ పాల్గొంటారు. ఈ సదస్సులో సౌదీ ఆరామ్కో, చెవ్రాన్, క్లీవ్ల్యాండ్ క్లినిక్, ఫైజర్, క్వాల్కామ్, సేల్స్ ఫోర్స్ కంపెనీల అధిపతులు పాల్గొననున్నారు. ఈ దిగ్గజ కంపెనీలన్నీ సౌదీ ప్రభుత్వంతో ఒప్పందాలపై, ఆ దేశపు పెట్టుబడులపై గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఏడాది మే నెలలో సౌదీలో ట్రంప్ పర్యటించారు. అమెరికాలో పెట్టే పెట్టుబడులను 600 బిలియన్ డాలర్ల నుంచి 1 ట్రిలియన్



డాలర్లకు పెంచుతామని ఆ సందర్భంగా ట్రంప్కు సల్మాన్ హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుకునే వేదికగా 'పెట్టుబడుల సదస్సు' నిలుస్తుందని ఆర్థిక రంగ పరిశీలకులు అంటున్నారు.

**సౌదీపై ట్రంప్కు వ్యక్తిగత ఆసక్తి :** ఇక ట్రంప్కు, ఆయన కుటుంబానికి సౌదీ అరేబియాపై వ్యక్తిగతంగా చాలా ఆసక్తి ఉంది. జెద్దా నగరంలో ట్రంప్ ప్లాజాను నిర్మించబోతున్నారు. ఈ విషయాన్ని ఈ ఏడాది సెప్టెంబరులోనే లండన్కు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ దార్ గ్లోబల్ ప్రకటించింది. దార్ గ్లోబల్, ట్రంప్ ఆర్గనైజేషన్ కలిసి చేపడుతున్న రెండో మెగా ప్రాజెక్టు ఇది. ట్రంప్ ఆర్గనైజేషన్ను డొనాల్డ్ ట్రంప్ కుమారులు నడుపుతున్నారు. గతంలో ఈప్రాజెక్టు గురించి ట్రంప్ను విలేకరులు ప్రశ్నించగా, కుటుంబ వ్యాపారంతో తనకు లింకేం లేదని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం వాషింగ్టన్కు ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్ చేరుకున్నారు. సతీమణి మెలానియాతో కలిసి సల్మాన్కు ట్రంప్ స్వాగతం పలికారు. అనంతరం వైట్ హౌస్ ఈస్ట్ రూంలో బ్లాక్ టై డిన్నర్ను ఏర్పాటు చేశారు. ఇందులో ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్, టెక్ ఎంట్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్, సాకర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో పాల్గొన్నారు.

## ఈసీపై రాహుల్ ఓట్ చోరీ విమర్శలు

● ఇది రాజకీయ అసంతృప్తి
● రాహుల్కు 272 మంది ప్రముఖుల లేఖ



న్యూఢిల్లీ: 'ఓటు చోరీ' ప్రచారంలో భాగంగా.. కేంద్ర ఎన్నికల సంఘం )పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఆయన విధానాలను విమర్శిస్తూ.. 272 మంది ప్రముఖులు రాహుల్కు లేఖ రాశారు. ఇది రాజకీయ అసంతృప్తిని వెళ్లగక్కేవిధంగా ఉందని ఆ లేఖల్లో అభివర్ణించారు.భారత ప్రజాస్వామ్యం, దాని పునాది సంస్థలపై దాడి జరుగుతుండటంపై ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. విధానపరమైన ప్రత్యామ్నాయాలను తీసుకురావడానికి బదులుగా.. వారి రాజకీయ వ్యూహాల కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందంటూ రాహుల్ చేసిన వాదనలను ప్రస్తావించారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసినందుకు, ప్రభుత్వ ఉద్యోగులపై బెదిరింపులకు పాల్పడినందుకు రాహుల్పై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదనే విషయాన్ని గుర్తుచేశారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్పై పదేపదే దాడి చేస్తూ ఓటు చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయంటూ.. నమ్మశక్యం కాని అసభ్యకరమైన వాక్చాతుర్యాన్ని ఉపయోగించారని మండిపడ్డారు.ప్రజాస్వామ్యం, ప్రతిపక్షాల ధ్వంసానికి ఈసీ కుటిల పన్నాగం ఈసీలో కిందిస్థాయి నుంచి ఉన్నతస్థాయి వ్యక్తుల వరకు ఎవరినీ వదిలిపెట్టబోనని బెదిరింపులకు పాల్పడటాన్ని తప్పుబట్టారు. ఈసీ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను విమర్శించడాన్ని ఖండించారు. ఎస్ఐఆర్ గురించి ఈసీ ఇప్పటికే స్పష్టమైన వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి.. కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ఆరోపణలు రాజకీయాలపై అతనికున్న అసంతృప్తిని కప్పిపుచ్చుకునే ప్రయత్నంగా.

# బంగ్లాదేశ్ నిరసనలకు బైడెన్ ప్రభుత్వం నిధులు

● నా తల్లి ప్రాణాలను కాపాడింది భారత్
● బంగ్లాదేశ్ అల్లర్లపై మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు వాజెద్




న్యూఢిల్లీ : భారత్ ఆశ్రయం కల్పించడం వల్లే తన తల్లి ప్రాణాలతో ఉందని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ అన్నారు. సంక్షోభ సమయంలో సాయం చేసినందుకు ప్రధాని మోదీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. గతేడాది ఢాకాలో జరిగిన అల్లర్లలో నిరసనకారులకు ఆయుధాలను సరఫరా చేసి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. తన తల్లి హయాంలో అరెస్టు చేసిన వేలాది మంది ఉగ్రవాదులను యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం విడిచిపెట్టిందని ఆరోపించారు. అలాగే జో బైటడెన్ ప్రభుత్వం మిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చించారని విమర్శించారు.మానవాళిపై హింసకు పాల్పడ్డారన్న కేసులో మరణ శిక్ష ఎదుర్కొంటున్న షేక్ హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ చేసిన అభ్యర్థనపై ఆమె కుమారుడు సాజిబ్ వాజేద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకంగా జరగని న్యాయ విచారణను పరిగణనలోకి తీసుకోని తన తల్లిని బంగ్లాదేశ్కు భారత్ అప్పగించదని తెలిపారు. బంగ్లా అభ్యర్థనను ఎలా డీల్ చేయాలో భారత్కు తెలుసన్నారు. భారత ప్రజాస్వామ్యం, చట్టబద్ధత పాలనపై తనకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. తన తల్లిపై అక్రమంగా కేసులను నమోదు చేశారని సాజిబ్ వాజేద్ వెల్లడించారు. న్యాయ విచారణలో అక్రమాలు జరిగాయని చెప్పిన ఆయన న్యాయవాదులను పెట్టుకునేందుకు కూడా తన తల్లిని అనుమతించలేదని తెలిపారు. విచారణను త్వరగా ముగించేందుకు పార్లమెంటు అనుమతి లేకుండా చట్టాలను సవరించారని ఆరోపించారు. న్యాయ ప్రక్రియను అనుసరించకుండా శిక్ష విధిస్తే ఏ దేశమూ సదరు వ్యక్తులను అప్పగించదని సాజిబ్ వాజేద్ తెలిపారు. 'భారత్ ఎల్లప్పుడూ మంచి మిత్రదేశంగా ఉంది. సంక్షోభ సమయంలో భారత్ నా తల్లి ప్రాణాలు కాపాడింది. ఆమె (హసీనా) బంగ్లాదేశ్ వీడకపోయి ఉంటే మిలిటెంట్లు ఆమె హత్యకు కుట్రలు చేసేవారు. నా తల్లి ప్రాణాలు కాపాడినందుకు ప్రధాని మోదీ ప్రభుత్వానికి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని. అప్పగింత జరగాలంటే న్యాయ ప్రక్రియను అనుసరించాలి. బంగ్లాదేశ్లో ప్రస్తుతం రాజ్యాంగ, చట్టవిరుద్ధమైన ప్రభుత్వం ఉంది. నా తల్లిని దోషిగా నిర్ధారించేందుకు, విచారణను త్వరగా ముగించేందుకు చట్టాలను సవరించారు. పార్లమెంటు అనుమతి లేకుండా చట్టాలను సవరించలేం. న్యాయవాదులను పెట్టుకునేందుకు కూడా నా తల్లిని అనుమతించలేదు. విచారణకు ముందే 17 మంది న్యాయమూర్తులను తొలగించి ధర్మాసనంలో ఎలాంటి అనుభవం లేని కొత్త జడ్జిలను నియమించారు. వారికి రాజకీయ సంబంధాలు ఉన్నాయి' అని సాజిబ్ వాజేద్ అన్నారు.

'అల్లర్ల వెనుక రాజకీయ కుట్ర' : గతేడాది ఢాకాలో చెలరేగిన అల్లర్ల వెనక రాజకీయ కుట్ర ఉందని హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ ఆరోపించారు. విద్యార్థుల ముసుగులో విధ్వంసానికి పాల్పడిన వారికి ఆయుధాలను ఐఎస్ఐ సరఫరా చేసి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. తన తల్లి హయాంలో అరెస్టు చేసిన వేలాది మంది ఉగ్రవాదులను యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం విడిచిపెట్టిందని ఆరోపించారు. వారి వల్ల భారత భద్రతకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. యూనస్కు ప్రజాదారణ ఉంటే ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని సాజిబ్ ప్రశ్నించారు.

'బైడెన్ ప్రభుత్వం నిధులు పారించింది' : బంగ్లాదేశ్లో ప్రభుత్వ మార్పు కోసం జో బైడెన్ యంత్రాంగం మిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చించిందని సాజిబ్ తీవ్రంగా ఆరోపించారు. యూఎస్ఎయిడ్ ద్వారా ఆ నిధులను పారించిందని నిందించారు.

## హసీనా అప్పగింతపై ఇంటర్ పోల్కు బంగ్లాదేశ్



ఢాకా : మానవత్వాన్ని మరచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో మాజీ ప్రధాని షేక్ హసీనా కు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. దీంతో ప్రస్తుతం భారత్లో ఆశ్రయం పొందుతున్న హసీనా, బంగ్లా మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ల అప్పగింతపై ఇంటర్పోల్ను ఆశ్రయించాలని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం అక్కడి విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు బంగ్లాదేశ్ మీడియా సంస్థలు వెల్లడించాయి.దేశం విడిచి పారిపోయిన హసీనా, అసదుజ్జమాన్ ఖాన్లపై రెడ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్పోల్ను అభ్యర్థించడానికి బంగ్లా ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేపట్టారని బంగ్లాదేశ్ దినపత్రిక ది ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ నివేదించింది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాల.



# వసుధైక కుటుంబం

# శ్రీ సత్యసాయి సంకల్పం

**మానవసేవే మాధవసేవగా సేవలు**

**శతజయంతి వేడుకలు జరుపుకోవడం మనకు ఓ వరం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ..**

**శ్రీ సత్యసాయి స్మారక తపాలా బిళ్ల ఆవిష్కరించిన ప్రధాని, చంద్రబాబు**

**అనంత దాహార్తిని తీర్చిన మహనీయుడు సత్యసాయి ః సిఎం చంద్రబాబు**

**సాయి స్థాపించిన సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా అమోఘ సేవలుః డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**





**పుట్టపర్తిలో శ్రీసత్య సాయి శతజయంతి ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంకు అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యంగా సత్యసాయి బాబా వారి బోధనలతో ప్రభావితమై.. మన దేశంలో మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు భక్తులు ఉన్నారు. పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్, బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

కోట్లాది భక్తులకు ఆయన ఆధ్యాత్మిక గురువు. ఆయన కులాలకు, మతాలకు అతీతంగా నిలిచారు. ఆయన భక్తులలో హిందువులతో పాటు ముస్లింలు, క్రిస్టియన్లు కూడా చాలామంది ఉన్నారు. సత్యసాయి బాబా తల్లిదండ్రులు ఈశ్వరమ్మ, పెద్దవెంకమ రాజు రత్నాకరమ్. బాబాకు నలుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. బాబా చిన్న వయసులోనే చాలా అద్భుతాలు చేశాడని చెబుతారు. చిన్న వయసులోనే బాబా అపర మేధావి, సేవాభావం గల వ్యక్తిగా ముద్ర పడ్డారు. అపర మేధావి అయిన బాబాకు నాట్యంలో, సంగీతంలో, రచనలలో మంచి పట్టు ఉంది. బాబా స్వయంగా పాటలు, పద్యాలు రాసి భక్తులను వినిపించాడు.1940వ సంవత్సరం మార్చి 8వ తేదిన తన సోదరుడు శేషమ రాజుతో కలిసి ఉరవకొండలో ఉన్న సమయంలో బాబాను ఓ తేలు కుట్టిందంట. ఆ సమయంలో బాబా తన స్పృహను కోల్పోయారంట. తేలు కుట్టిన కొద్ది రోజులకు బాబా బిహేవియర్లో మార్పు వచ్చింది. తనకు తాను నవ్వుకోవడం, ఏడ్వటం, అప్పటికప్పుడే నిశ్శబ్దంగా మారి పోవడం చేసేవారు. ఆ సమయంలో ఇతను తనకు ఇంతకుముందు ఏ మాత్రం పరిజ్ఞానం లేని సంస్కృతంలో పాటలు పాడేవారు. బాబా పరిస్థితి చూసి వైద్యులు హిస్టేరియా అని నమ్మేవారు. దీంతో చేసేది లేక బాబా తల్లిదండ్రులు బాబాను పుట్టపర్తికి తీసుకు వచ్చారు. వారు బాబాను అనేకమంది వైద్యుల వద్దకు, ఆధ్యాత్మిక గురువుల వద్దకు తీసుకు వెళ్లారు.మే 23 1940లో బాబా చేసిన ఓ చర్య వల్ల బాబా తండ్రి బాబాను ఓ అద్వితీయ మహోన్నతుడుగా భావించాడు. బాబా తండ్రి ఓ కర్ర తీసుకొని నీవెవరు అని అడిగాడు. అప్పుడు బాబా తాను షిరిడీ సాయిబాబా ప్రతిరూపాన్ని అని చెప్పాడు. ఆ తర్వాత బాబా తనకు ఎవరితోనూ సంబంధం లేదని చెప్పారు. తాను షిర్డీ సాయికి ప్రతిరూపం అని చెప్పడం, తనకు ఎవరితోనూ సంబంధాలు లేవని చెప్పడంతో ఆయనకు భక్తులు తయారవడం ప్రారంభం అయింది. పద్నాలుగేళ్లకే బాబా ఆధ్యాత్మిక మార్గం పట్టారు. ఆ తర్వాత సత్యసాయి మద్రాసుకు, దక్షిణ భారతంలో పర్యటనలు ప్రారంభించారు. దీంతో తొందరగానే ఆయనకు భారీ సంఖ్యలో భక్తులు తయారయ్యారు.1944వ సంవత్సరంలో భక్తులు బాబా స్వగ్రామం పుట్టపర్తిలో ఓ మందిరాన్ని నిర్మించారు. ఆ తర్వాత 1948లో ప్రారంభం అయిన ప్రశాంతి నిలయం 1950కి పూర్తయింది. 1957వ సంవత్సర కాలంలో బాబా ఉత్తర భారత దేశ దేవాలయాల సందర్శనకు వెళ్లారు. 1954లోనే బాబా చిన్న పాటి గ్రీన్ హాస్పిటల్ను పుట్టపర్తిలో నిర్మించారు. 1963లో బాబాకు నాలుగుసార్లు గుండెనొప్పి వచ్చింది. ఆ సమయంలో బాబా తాను మరణించాకు కర్ణాటకలో ప్రేమసాయి అవతారం ఎత్తుతానని చెప్పారు.ఆ తర్వాత 1968 జూన్ 29న బాబా మొదటిసారి విదేశాలకు వెళ్లారు. ఉగండా, నైరోబీ తదితర దేశాలకు వెళ్లారు. ఆయా దేశాలకు వెళ్లిన బాబా తాను ఏ మతపరంగా రాలేదని ప్రేమను పంచడానికే వచ్చానని చెప్పారు. తనవైపు ఎవరినీ తిప్పుకోవడానికి, ప్రలోభ పెట్టడానికి రాలేదని, కేవలం ప్రేమ పంచి, ఎవరిపై వారికి నమ్మకం కలిగించడానికే వచ్చానని ఆయా దేశాలలో చెప్పేవారు.మన రాష్ట్రం రాజధానిలో ప్రసిద్ధి పొందిన శివం మందిరాన్ని 1973లో ఎస్టాబ్లిష్ చేశారు. అలాగే 1981 జనవరి 19న చెన్నైలో సుందరం మందిరాన్ని ప్రారంభించారు. 1995లో రాయలసీమ ప్రాంతంలో బాబా నీటి ప్రాజెక్టు పనులు చేపట్టారు. 2001లో పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించారు. బాబా 2005వ సంవత్సరం నుండి వీల్ చైర్కే పరిమితం అయ్యారు. తాను దేహం కలవాడిని కాదని, దేహిని అని చెప్పారు. తాను నిర్యాణం చెందినప్పటికీ మళ్లీ పుడతానని పలు సందర్భాలలో చెప్పారు. అయితే భక్తుల ప్రార్ధనలే తనకు ప్రాణం అని కూడా చెప్పారు. ప్రతి దేహం గిట్టక తప్పదని చెప్పారు.బాబా తన భజనల సీడీలను చాలా విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది భక్తులను, వేల సేవాకేంద్రాలు, ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన శ్రీ భగవాన్ సత్యసాయి బాబ (Bhagavan Sri Sathya Sai Baba)తాను స్థాపించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లోనే గత నెల 28న మంచాన పడ్డారు. 28 రోజుల అనంతరం బాబా ఆదివారం ఏప్రిల్ 24న ఉదయం 7.40 నిమిషాలకు నిర్యాణం చెంది బాబా భక్తులలో విషాదం నింపారు.



**22న రాష్ట్రపతి రాక..**

కాగా, నవంబర్ 22న జరిగే కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వస్తారని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ వెల్లడించారు. అదేరోజు సాయంత్రం జరిగే స్నాతకోత్సవానికి.. 23న జరిగే జయంతి వేడుకలకు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ హాజరవుతారని తెలిపారు.

## విదేశాలలో సైతం బాబా సేవలు : పవన్ కళ్యాణ్



విదేశాల్లో సైతం సత్యసాయి భక్తులను చూశానన్న పవన్: ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన, ఆధ్యాత్మిక శక్తి సత్యసాయి అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ అన్నారు. అత్యంత వెనకబడిన అనంత పురం జిల్లాలో ఆయన పుట్టడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోం దని పేర్కొన్నారు. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను చూ శానని పవన్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడని పవన్ వెల్లడించారు.సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఆలోచించారని పవన్ గుర్తు చేశారు. జల్జీవన్ మిషన్ తరహాలో ఆయన అప్పట్లోనే అన్ని ఏర్పాట్లను చేశారు. అలాంటి సేవా తత్పరత ఆయనది. సచిన్ తెందూల్కర్తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు. వారిలో ఐఏఎస్లు కూడా ఉండటం గమనార్హం. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొన సాగిస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు."అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో సత్యసాయి బాబా జన్మించడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను నేను చూశాను. సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఎప్పుడూ ఆలోచించేవారు. ఆధ్యా త్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడు సత్యసాయిబాబా. సచిటన్ తెందూల్కర్తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్ర భావితం చేశారు. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొనసాగిస్తాం".డిప్యూటీ సీఎం - పవన్ కల్యాణ్ అన్నారు.

## కొత్తగా సత్యసాయి రథోత్సవం



బాబా జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏటా వేణుగోపాలస్వామి రథోత్సవం నిర్వహించేవారు. ఈ ఏడాది కొత్తగా సత్యసాయి రథోత్సవాన్ని ప్రారంభించారు. దేశ, విదేశాల నుంచి వచ్చిన భక్తులు సత్యసాయి దర్శనంతో పులకించారు. రథోత్సవంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, సత్యకుమార్, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, కలెక్టర్ శ్యామ్ప్రసాద్, ఎస్పీ సతీశు కుమార్, సినీనటుడు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి పవిత్రభూమిలో ఏదో మహత్తు ఉంది



సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తమ అదృష్టమని ప్రధాని మోదీ అన్నారు. సత్యసాయి భౌతికంగా లేకున్నా. ఆయన ప్రేమ మనతోనే ఉందన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా ఆయన జీవించారని, భారతీయ నాగరికతకు సేవ మూల కేంద్రంన్నారు. భక్తి, జ్ఞానం, కర్మ ఈ మూడూ సేవతోనే ముడిపడి ఉంటాయన్నారు. సేవే పరమ ధర్మమని మన నాగరికత చెప్పిందని వివరించారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయని, అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు ఇదే బాబా నినాదమని, ఆయన బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తుందన్నారు. కోట్లమంది బాబా భక్తులు మానవసేవ చేస్తున్నారని, బాబా ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. చాలామంది జీవితాలను బాబా సమూలంగా మార్చేశారని, లక్షలమందిని బాబా సేవామార్గంలో నడిపించారని ప్రధాని మోదీ అన్నారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారన్నారు. 20 వేలమంది బాలికలకు ఇవాళ సురక్ష సమృద్ధి యోజన అందించారన్నారు. బాలికల ప్రగతిలో సురక్ష సమృద్ధి యోజన కీలకమైందని వివరించారు. గరీబ్ కల్యాణ్ యోజన లబ్ధిదారుల సంఖ్య వంద కోట్లకు చేరిందని, ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకెళ్లాలని ప్రధాని మోదీ సూచించారు. స్థానిక ఉత్పత్తుల మార్కెటింగ్కు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు మానవ సేవయే.. మాధవ సేవ అన్న సత్యసాయి బాబా ప్రేమ సూత్రాలు ప్రపంచం మొత్తం వినిపిస్తున్నాయని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి బాబా నిలిచారన్నారు. సత్యసాయి బోధనలు ప్రపంచానికి సన్మార్గం చూపాయని ప్రధాని మోదీ అన్నారు. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం.. వేలాది జీవితాలను మార్చేసిందన్నారు. ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన స్ఫూర్తి.. లక్షల మందిని సేవా మార్గంలో మళ్లించిందన్నారు. సమాజ సేవకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన సత్యసాయి.. తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉందన్న ప్రధాని.. సత్యసాయి స్థాపించిన సంస్థలన్నీ ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతకు ముందు ప్రశాంతి నిలయానికి చేరుకుని.. సాయి కుల్వంత్ హాల్లో సత్యసాయి మహా సమాధిని ప్రధాని దర్శించుకున్నారు .. ప్రశాంత నిలయంతో పాటు చుట్టుపక్కల ఆలయాల భవనాలన్నీ రంగు రంగుల దీపాలతో అత్యంత సుందరంగా సిద్ధం చేశారు.

**రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లల ఆవిష్కరణ :** ఈ సందర్భంగా సత్యసాయి స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, క్రికెటర్ సచిన్, సినీ నటి ఐశ్వర్య రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబాబంగారు విగ్రహం

వేద మంత్రోచ్చారణలు, వేలమంది భక్తుల సాయి నామస్మరణల నడుమ వెండి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. 9.2 కిలోల బంగారంతో సిద్ధం చేసిన సత్యసాయి ఉత్సవ విగ్ర హాన్ని 31.8 అడుగుల ఎత్తయిన వెండి రథంలో ప్రతిష్ఠించి పట్టణ వీ ధుల్లో ఊరేగించారు.రథం తయారీ లో 180 కిలోల వెండిని, పూతగాకి లో బంగారాన్ని వినియోగించారు. మంగళవారం ఉదయం వేదపఠనం తో కార్యక్రమాలు మొదలవగా, విశ్వ శాంతిని కాంక్షిస్తూ మహా సమాధి వద్ద 1,100 జంటలు సామూహిక సత్య నారాయణ వ్రతం ఆచరించాయి. సాయికుల్వంత్ మందిరం నుంచి సత్యసాయి, వేణుగోపాలస్వామి, సీతారామ, హనుమాన్ ఉత్సవ విగ్రహాలను సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, వేద పండితులు తీసుకురాగా భకి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నేటి జల్జీవన్ మిషన్కు నాటి సత్యసాయి పథకమే అంకురం :** విదేశాల్లో సత్యసాయి భక్తులను చాలా మందిని చూశానని ఆయన గొప్పతనం గురించి విదేశీయులు సైతం చెబుతారని పవన్ కల్యాణ్ అన్నారు. సత్యసాయి అత్యంత వెనకబడిన జిల్లాలో వెలిశారని తెలిపారు. సామాన్యుడికి తాగునీరు ఇవ్వాలని సత్యసాయి ఆలోచించారన్నారు. ఈ క్రమంలోనే తాగునీటి పథకానికి రూ.400 కోట్లు వెచ్చించారని స్పష్టం చేశారు. నేటి జల్జీవన్ మిషన్కు నాటి సత్యసాయి పథకమే అంకురమని పవన్ కల్యాణ్ కొనియాడారు. సత్యసాయి వేలమంది భక్తులను ప్రభావితం చేశారని, ఆయన ఇక్కడ పుట్టడం మన అదృష్టం అని పవన్ కల్యాణ్ అన్నారు.కోట్లాది భక్తుల ఆరాధ్య దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 1926 నవంబర్లో 23న జన్మించారు. ఆయన అసలు పేరు సత్యనారాయణ రాజు. బాబా జన్మించింది గోవర్ధనపల్లిలో అదే ఇప్పుడు పుట్టపర్తిగా మారింది. భక్తులకు షిరిడి సాయిబాబా అవతార పురుషుడిగా తనను తాను చెప్పుకున్నారు. షిరిడీ సాయిబాబా మరణించిన తర్వాత ఎనిమిదేళ్లకు బాబా జన్మించారు. సాయిబాబా జీవితంలో ఎన్ని కాంట్రవర్సీలు వచ్చినప్పటికీ ఆయన చేస్తున్న సేవలను మాత్రం ఎవరూ వేలెత్తి చూపించలేక పోయారు. బాబా గోల్డు రింగ్స్, విబూది సృష్టించి భక్తులకు కానుకలుగా ఇచ్చేవారు.

**మేజర్ న్యూస్ పుట్టపర్తి**

## విశ్వశాంతి, సర్వమానవ సేవా మార్గం



విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం ఆయనని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచమంతా ప్రేమను పంచిన మహానుభావుడు సత్యసాయి బాబా అని తెలిపారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు.ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు.సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలి:అంతేకాకుండా దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని చంద్రబాబు తెలియజేశారు. ట్రస్ట్కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగం గా సత్యసాయి స్పందించేవారు.ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి.సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు అన్నారు."మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు.దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది.దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు.భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం సత్యసాయి.ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకో వాలి.సత్యసాయి చూపిన మార్గంలో అందరూ ముందుకెళ్లాలి"అన్నారు చంద్రబాబు



## పాల్గొన్న ప్రముఖులు

సత్యసాయి శత జయంత్యుత్సవం నేపథ్యంలో పుట్టపర్తికి పలువురు ప్రముఖలు వచ్చేసారు. ప్రదాని మోడీ తో పాటు సీఎం చంద్రబాబు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, విద్యాశాఖ మంత్రి లోకేశ్, క్రికెటర్ సచిన్ తెందూల్కర్, సినీనటి ఐశ్వర్యరాయ్ ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్, మంత్రులు అనగాని సత్య ప్రసాద్, పయ్యావుల కేశవ్ హాజరయ్యారు ప్రధాని పర్యటన దృష్ట్యా అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. డీజీపీ హరీశ్కుమార్ గుప్తా దగ్గరుండి బందోబస్తును పర్యవేక్షించారు.

